Reg. No. 1119

విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Tuesday, 7-9-43 No. 133

స్టాలినోకు మూడు మైళ్ళ చేరువలో రష్యను సేనలు

మాస్కో, సెప్టెంబరు 6:—

రష్యను సేన ఇప్పుడు స్టాలినోనగరమునకు 8 మైళ్లదూరములో ఉన్నదని రష్యను సైనికవ్యవహార విమర్శకుడగు కర్నలు ఆండ్రీవ్ ప్రకటించెను. మాకీవ్కాయున్నూ కొనోటూపు నగరమున్నూ రష్యనలచే తిరిగి ఆక్రమింపబడెను.

డానెజు నదీతీరప్రాంతములోని జర్మను సేనలు చాలా ప్రదేశములను ఖాళీచేసి ఒక సంకుచితతరంగములోనికి చేరుచున్నవి. ఈ పనిని జర్మనుసేనలు తొలనదినములుండియు చేయుచున్నవి.

డొన్బాసునదీప్రాంతంలో ఆక్రమింపబడిన పట్టణములు

డొన్బాసు ప్రాంతంలో రష్యనులు యీ క్రింది 27 పట్టణముల ఆక్రమించి కొన్స్టాంటీనోవ్కా క్రుమాటోర్స్కా నాపోలీయా నికోలాయెవ్కా ఆలెక్జియెవ్కా గ్రూమకోవా స్కాయా సికిపోలోవ్కా షెర్బినోవ్కా పెట్రోవ్కా నోవోబాఖ్మూటోవ్కా నోవోపెలోవ్కా ఖాన్జెంకోవో వాలాన్కోవ్కా పరోలియా బోవ్కా బెలెయెవ్కా బాఖమూన్ ప్రాంతంలో నోవోపీనీ పోటెనికి కొజాస్కోయా క్రుస్కాయా పోపోవా స్లోబ్దా యెల్మియా బ్రియాంస్కు నదీ ముఖద్వార మావిద్ద దూ జ్నో యీ బోల్షేవో మెయియాకినో నోవాయా బాగోవ్ జకోవ్ అంటోనోవ్కా.

డొన్బాసులో నడిబొడ్డుగానున్న స్టాలినో నగరమును రష్యనుసేనలు సమీపించుచున్నవి.

బ్రియాంస్కుకు దక్షిణంగా రష్యను సేనలు విజృంభించి బ్రియాన్స్కును నలువైపుల ముట్టడించుచున్నవి.

యూక్రేయిను ముఖ్యపట్టణమైన కీవు నగరమునకు యీశాన్యంగా 18 మైళ్లలో జెర్నా నదిమీద మేరింగోవు అనే పట్టణం కలదు. అది చాలామంచి రైలుజంక్షన్. దానిని ముట్టడించుటకు రష్యను సేన కొనోటోపు మీదుగా వచ్చుచున్నది.

డొన్బాసు నదీప్రాంతంలో రష్యను సేనలు 9 మైళ్లు ముందుకు నడిచినవి. సుమారు 100 జనపదములను ఆక్రమించెను. బ్రియాంస్కుకు దక్షిణంగానున్న రష్యను సేనలుకూడా ముందంజజేసి సుమారు 90 జనావాసములను ఆక్రమించెను.

ఖార్కోవ్కుకు పైరృతిగానున్న రష్యను సేనలు చాలా జనావాసములను ఆక్రమించెను. స్మోలెంస్కు ప్రాంతంలో రష్యను సేనలు జర్మనుసేనలతో అక్కడక్కడ పోరాడెను. రష్యనులు తమ స్థావరములను కట్టుదిట్టము చేసికొనుచున్నారు.

నిన్న అన్ని రంగములలోను 119 జర్మను టాంకులున్ను 92 జర్మను విమానములున్ను ధ్వంసం చేయబడెను.

ఫిన్లాండు సముద్రతీరంలో రష్యను సేనలు దిగుటకు ప్రయత్నం

లండను, సెప్టెంబరు 6:—

జర్మను వార్తాసంఘము ఇట్లు ప్రకటించెను:—

ఫిన్లాండు సింధుశాఖలోని తూర్పుభాగంలో లూగానియుక్తాగ్రగడ్డ యొక్క తూర్పుకొస్తామీదనున్న రూపీవద్ద ఒక పెద్ద రష్యను సేనను దింపుటకు పెద్దరష్యను నౌకాదళము చేయుదయము ప్రయత్నము చేసెను.

రష్యనులు ఆక్రమించినపట్టణములలో ముఖ్యమైనవి

మాస్కో – ఇదిడొన్బాసు ప్రాంతంలోనిది. స్టాలినోకు 10 మైళ్ల తూర్పుగా ఉంది. టాగన్‌రోగ్-స్టాలినుకు రైలుమార్గం మీద ఉన్నది. కోనోటాపు – ఇది కుర్స్కు-కీవు రైలుమార్గం మీద మధ్యగా మధ్యరష్యాలో ఉన్నది. కుర్స్కునుంచి 105 మైళ్లలోను కీవునుంచి 125 మైళ్లలోను ఉన్నది. స్లావియాంస్కు-ఇది స్టాలినోకు 60 మైళ్ళ ఉత్తరంగా ఉంది. మిల్లెరోవో-ఖార్కోవు రైలుమార్గములు జంక్షనులో ఉంది. క్రాసూటోర్స్కియా ఇది డొన్బాసు ఎనుప ప్రాంతంలో ఉంది. ఇది స్లావియాంస్కుకు 25 మైళ్ల పడమరగా ఉంది.

ఎనిమిది వేల యూదుల శవాలు

మాస్కో, సెప్టెంబరు 6:—

టాగన్‌రోగునకు దెబంపల ఒక సంబులో 8 వేల యూదుల శవాలు కనిపించెను. వారు జర్మనులచే చంపివేయబడిరి. అని మాస్కో రేడియో నేడు పోలాండ్‌లంత్రి ప్రకటించెను.

ఇటలీలో ఫాసిస్టుల అరెస్టు

రోం, సెప్టెంబరు 6:—

ఫాసిస్టుసేనకు అధిపతియగు గాల్బియట్టి గారిని ఆగస్టు నీళ్ళారి ఫాసిస్టు పత్రికా రచయితల సంఘమునకు శౌర్యచర్యయను మెటీగారిని బడాగ్లియో ప్రభుత్వము అరెస్టు చేసెను.

'ఆహారసమస్యా పరిష్కారానికి గాంధిజీ పూనుకోవాలి

'డాన్' పత్రిక సూచన

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:—

ఆహారపరిస్థితిని పరిష్కరించి ప్రజల ప్రాణాలు నిలిపేందుకు ఆగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకొని గాంధీజి ముందుకు రావాలి. అని డాన్ పత్రిక సంపాదకీయంలో వ్రాసింది. ఎన్నికలు జరిపి శాశ్వతంగా ఒక ప్రభుత్వాన్ని ఏర్పరచి ప్రజల ప్రాణాలను రక్షించాలి. బందనులైన్సు చెప్పినట్లు చూపులు అధికమైతే యుద్ధయత్నాలకు గూడా నిరోధం కలుగుతుంది. సరియైన యుక్తత్వం బయలుదేరి వ్యవహారాలను సరిదిద్దకపోతే ఈతి బాధలు, వ్యాధులు గూడా దేశమంతా బయలుదేరవచ్చు, వ్యాధి బయలుదేరితే అది ఒక తుంధార్తులనే బాధించదు. అంతు లేకుండా బాధలు తీసేవాళ్ళను గూడా పీడిస్తుంది. కొందరు తుంధార్తులకు సహాయము చెయ్యాలనీ ఆరువేల మైళ్ళ దూరాన ఉన్న వెవెల్జిన్ విధానాలు చూచుమనీ యుద్ధానంతర కార్యక్రమ మనీ ఏవేవో మధుర భాషణాలు చేస్తున్నారు. ఇట్లాంటి సమయములో గాంధిమహాత్ముడు తన ఆగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకొని, ఆహారసమస్యా పరిష్కారానికి పూనుకుంటే ప్రతిష్టకు ఏ మాత్రం భంగంరాదు. అప్పుడంతా ఆయన స్థిత్వాన్ని కారుణ్యాన్నీ, మానవసేవా సక్తిని జేజేలన్ పొగడవలరు.

ప్రపంచ భద్రతకు ఆంగ్ల అమెరికాల సఖ్యత అవసరము

హార్వార్డు విశ్వవిద్యాలయంలో చర్చిలుప్రధాని ఉపన్యాసం

కేంబ్రిడ్జి, (మాన్సుసెట్సు) సెప్టెంబరు 6:—

ప్రధాని చర్చిలుకు డాక్టర్ ఆఫ్ లాసు బిరుదము నొసంగుటకు హార్వర్డు విశ్వవిద్యాలయాధ్యక్షుడగు జేమ్సు కోనెంటుగారు ప్రత్యేకముగా నొక పట్టప్రదాన సభను సమావేశపరచిరి. భార్యతోను కుమార్తెతోను చర్చిలుగారు సభకువచ్చి పట్టమును స్వీకరించుచు నిట్లుచెప్పిరి:—

నా జీవితకాలములో రెండు సార్లు అమెరికా ఘోరసంగ్రామములో ప్రవేశించి సర్వశక్తుల పోరాడవలసినదయ్యెను. ఐరోపా నుండి యుద్ధము అమెరికాకు గూడ వ్యాపించెను. యుద్ధములో మాకు ప్రస్తక్తి లేదని చెప్పుట వలన ప్రయోజనము లేకపోయెను. విధిచేష్టితములనుల్లంఘనీయములుగదా! ఈవిధిచేష్టితముల వలన ప్రతివాని జీవితము పరిసరములు, దృష్టము శీఘ్రముగా మారిపోవుచుండును.

గొప్పవారు కావలసినచో బాధ్యత నిర్వహించవలెను

అమెరికా ఈ యుద్ధములో చేరవలసి వచ్చినందుకుగల కారణములలో నొక్కటానిని పేర్కొనెదను.

బాధ్యతలను భారముగా నిర్వహించినప్పుడే గొప్పతనము కలుగగలదు. అమెరికా ప్రజలు పూర్వపు మంగూకములనలెనుండి ప్రపంచవ్యవహారములతో తమకు ప్రసక్తిలేదని తలచియుండినచో ఈ యుద్ధములో చేరవలసిన అవసరమే కలిగియుండెడిదికాదు. ప్రపంచము అమెరికాను మరచిపోయి యుండెడిది. ప్రపంచ సమస్యలలోను కష్టసుఖములలోను పాల్గొనకుండ యెవ్వరికిని నాగరిక ప్రపంచములో నాయకత్వము లభింపదు. ప్రపంచసమురయెడల తమకుగల బాధ్యతను అమెరికాప్రజలు తప్పించుకొనవలరు. అమెరికాబలము సౌభాగ్యము వృద్ధియగు కొలది ఈ బాధ్యత హెచ్చుచుండును.

ముందుకు వెళ్ళవలెను

యానసాధనముల మూలకముగా అనేక వేలమైళ్ల దూరమునున్న దేశములు సన్నిహితములగుచున్నవి. ఈ సమయమున బ్రిటిషు యువకులకును, అమెరికా యువకులకును నేను చెప్పునదేమనగా: 'మీరు ఆగ వీలు లేదు. ముందుకు వెళ్లవలెను. ఆగుటకు వీలు లేనిస్థితి యిప్పుడు యేర్పడినది. ప్రపంచములో సంపూర్ణముగా అరాజకమైన యేర్పడవలెను లేక శాంతి క్రమపరిపాలనమైనా యేర్పడవలెను.'

ఈ ప్రయత్నమున మీకు బ్రిటిషు సామ్రాజ్యము, కామన్ వెల్త్ తోడ్పడగలదు. ఉభయులను ఏకముచేయు బంధము లనేకములు కలవు. ప్రభుత్వ విధానము, ప్రజాసమములు మాత్రమేగాక భాష, న్యాయశాస్త్రము, పారమ్పర్యము మనలను బంధించుచున్నవి. మనమందరము ఒకజాతివారము, న్యాయదృష్టి స్వాతంత్ర్యాను రక్తి ఆంగ్లము మాట్లాడు ప్రజలందరికిని సమానములే. నిరంకుశత్వము మనశత్రువు, ఈఘోర రాక్షసిని రూపుమాపుటకు మనము సర్వదా సంసిద్ధులమై యుండవలెను. యుద్ధమునందు మాత్రమేగాక మానవునిగౌరవమునకు, హక్కులకు సంబంధించిన భావప్రపంచమునందు సైతము మనము కలిసి ముందుకు నడువవలసియున్నది.

యుద్ధ సమాలోచక సంఘము

ఇప్పుడు సమష్టి యుద్ధ సమాలోచక సంఘము నిరంతరముగా పరిచేయుచున్నది ఈ సంఘసభ్యులు బ్రిటిష్ యుద్ధమంత్రివర్గ ప్రతినిధియగు వా నాయకత్వమునను ప్రెసిడెంటు రూజువెల్టు నాయకత్వమునను పనిచేయుచున్నారు. బ్రిటిషు అమెరికను సైన్యములను, నావలను విమానములను మందుగుండును ఉపయోగించుచుమయమై ఈ సంఘమువారు నిర్ణయములు చేయుచున్నారు. ఉభయులకు విభేదములు లేవనిగాను. విభేదములుండుట సహజమే. కాని ఈ సంఘసభ్యులు ఒండొరుల పెరింగియున్నారు. పరస్పరవిశ్వాసము వారికికలదు. చాలాకాలమునుండి వారు కలిసి పనిచేయుచున్నారు. ఈ సంఘమువారు అన్నివిషయములను బాగుగా చర్చించి మాకు ఏకగ్రీవంగా సలహానిచ్చుచున్నారు. ఇదిచాలా ప్రశస్తమైన యేర్పాటు, గత యుద్ధములో నిట్టి యేర్పాటు లేకపోయెను. రెండు మిత్రదేశములు ఒక్కసారి పోరాడు యిట్టి యేర్పాటు చరిత్రలో నెచ్చటను కానము. బ్రిటిషువారా, అమెరికనులా, కెనెడియనులా అను ప్రసక్తిలేకుండ అవసరమైనచోటికి అవసరమైనవారిని పంపుటకు జనరల్ ఈసెన్‌హోవరు డిప్యూటీ జనరల్ అలగ్జాండరుగారలు ఉత్తరువులు జారీచేయుచున్నారు. యుద్ధముముగియగానే ఈ యేర్పాటును తొలగించుట అవివేకము. మన క్షేమమునకును, ప్రపంచ భద్రతకును యుద్ధానంతరము గూడ ఈ యేర్పాటు అమలులోనుండు టవసరము. ప్రపంచ భద్రతకు, శాంతికి భంగము కలుగకుండ మరి యొక యేర్పాటు జరుగువరకైనను ఈ యుద్ధసమాలోచక సంఘముండు టవసరము. ఈ విషయము అమెరికాలో పాశ్చిసమస్యగనూ కాదా యను విషయము ఢిల్లీకు తెలియదు. బ్రిటనులో మాత్రము యిది పార్టీ సమస్యకాదు. ప్రపంచ శాంతిని గూర్చి చేయు మరియొక యేర్పాటు జరుగువరకు మన జీవితములను, స్వేచ్ఛను రక్షించిన సంస్థను విడవాడ వీలు లేదు.

భాషాప్రాబల్యము

బ్రిటను అమెరికాలు ఒకేభాష మాటాడుట వలుటచేత 19 వ శతాబ్దాంతమున మానవచరిత్రలో గొప్ప పరివర్తనలు జరుగునని జర్మనీ మహాపురుషులలో నొక్కడైను బిస్మార్కు చెప్పియుండెను. ఈ మాట యెంతయు సత్యము. ఒకేభాష మాటలాడువారగుటచేత మనము ఒక్కనివలె పోరగలుగుచున్నాము. ఆంగ్లము మనందరికి అనుభవనీయమగు అమూల్యమైన చిత్రార్జితము. అమెరికా ప్రజలకును, బ్రిటిషు ప్రజలకును సమాన పౌరసత్వపుహక్కు లేర్పడుట కిది త్రోవజూపవచ్చును. ఈ భాషను మనము ప్రపంచమంతట వ్యాపింపజేయవలెను. 'బేసిక్ ఇంగ్లీషు'ను పరిశీలించి నిశేదక పంపుటకు యిటీవల నేను బ్రిటిషుమంత్రులతో కూడిన ఒక సంఘు మేర్పరిచియుంటిని. ఈ భాషను ప్రచారము చేయుటకు మీ విశ్వవిద్యాలయమువారు కూడ చాల కృషిచేసిరి. ఇందుకు నేను కృతజ్ఞుడను. ఈ భాష ప్రచారమువల్ల శాంతిరక్షణ

(4..వ పేజి చూడుము)

న్యూగినీ ద్వీపంలో కొత్త మిత్రసేనలు దిగినవి

సిడ్నీ, సెప్టెంబరు 6:—

నావలమీదను విమానములమీదను అమెరికను ఆస్ట్రేలియను సేనలు న్యూగినీలో లే అను ముఖ్యస్థలమునకు ఉత్తరముగా దిగి లే వంకకు పదిమైళ్లదూరము త్రోసికొని వచ్చినవి. మరికొంత సేనను తెచ్చుటకు నావలు విమానములు మరలిపోయినవి.

ఈ ఆస్ట్రేలియనుసేనలు పనక ఈనిప్పు నీ బియా యుద్ధములలో పాల్గొని పేరన్నికగన్నవి.

ఈ క్రొత్తసేనల పురోగమన ఫలితంగా లేలమీదనున్న 20 వేల జపాను సేనకు సుప్పకలుగుచున్నది. ఈ సేనకు సప్లయిలు పసిఫిక్ కష్టసాధ్యమునను. నావలమీద సప్లయిలు తెచ్చి దింపవలెను. లేదా మిత్రసేనలను భేదించి సప్లయిలను కొనిపోయి చేర్చవలెను. ఇవిరెండును సమాన కష్టనష్టములతో కూడిన శౌర్యములు.

అమెరికను ఆస్ట్రేలియను సేనలు కోస్తాలో దిగునపుడు జపానువిమానములు పడిన బాంబులవల్ల కలిగిన నష్ట మత్యల్పము. మాక్ ఆర్థరుగారు ప్రత్యేకముగా అమెరికను ఆకాశభటులు నిర్వహించిన శౌర్యములు తిలకించుచుండిరి.

అమెరికను సప్లయిలు

పైరృతి పసిఫిక్కు రంగములో ఆస్ట్రేలియా నుండి మిత్రసేనలు జపానువారిపై విజృంభించునని అమెరికా సంయుక్తరాష్ట్రాముల సహాయయుద్ధశాఖా మాత్యులను పాటర్సను గారు చెప్పియుండిరి. ఇప్పుడు అరువు కవులు పద్ధతుల మీద అమెరికా సంయుక్తరాష్ట్రములు ఆస్ట్రేలియాకు, యుద్ధ సామగ్రియు ఇతర సప్లయిలును, ఇదివరకు కన్న సుమారు మూడింతలు పంపుచున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములు తాను ఎంత సరకు పంపగలదో, అంతసరకు పంపితీరును.

ఏతెన్సు సెలోనికాల ఆక్రమణం

గ్రీసులో జర్మనుల చర్యలు

స్టాకహోం, సెప్టెంబరు 6:—

గ్రీసులో ఏతెన్సు సెలోనికా నగరములను జర్మనులు ఆక్రమించుకొనిరి. ఇటాలియనులు అద్భుతనుండి విడలిపోయిరి. గ్రీకులతిరుగుబడినచో అణచుటకు జర్మనులు సిద్ధముగా నున్నారు. అందుకుగాను నగరవీధులలో మరఫిరంగులుంచిరి. పౌరజనమునకు ఆహారము లేకుండ జర్మనులే వశపరచుకొనుచున్నారు.

కౌంటు కియానో

అర్జెంటైనా రాయబారి కార్యాలయములో తలదాచుకొనెనా?

బ్యూనోస్ఎయిర్స్, సెప్టెంబరు 6:—

ముసోలీని అల్లుడగు కియానో ప్రభువు బడాగ్లియో ప్రభుత్వముచేత అరెస్టుకాకుండ తప్పించుకొనుటకై ఇంటి ముఖ్యపట్టణమగు రోములో అర్జెంటైనా రాయబారి కార్యాలయములో తలదాచుకొన్నట్లు వదంతి పుట్టినది. ఈవార్త సత్యమా కాదా అను సంగతి తమకు తెలియదు అని అర్జెంటైనా విదేశాంగశాఖవారు తెలియజేసిరి.

సాన్ స్టెఫానో బ్రిటిషు వశమైనది

ఇటలీపై కొత్తదాడులు జరుగవచ్చునని శత్రుభయం

లండను, సెప్టెంబరు 6:—

పూర్వాలోచిత పద్ధతిప్రకారం, ఇటలీలో కలాబ్రియా దక్షిణభాగమును, తమ సేనలును ఇటాలియను సేనలు పౌరజనము భూశిచేసినదని జర్మను వార్తాసంఘము బయలుపెట్టినది.

అష్టమ బ్రిటిషుసైన్యము సాన్ స్టెఫానోను పట్టుకొన్నది. సిల్లామండి సాన్ స్టెఫానోవరకు గల స్థలములను బ్రిటిషుసేన వశపరచుకొని శత్రురక్షణ స్థానములలో మరి కొంతదూరము ముందుకుపోవుటకు అవకాశ మేర్పరచుకొన్నది.

జర్మనులతో పోరు

అష్టమ బ్రిటిషుసైన్యము మొట్టమొదట జర్మనులను కలసికొనినది, బగ్నారాదర్గర. వారిని జయించియే బగ్నారాను స్వాధీనపరచుకొనెను. వెనుకటితర్గనపుడు రోడ్లను వంతెనలను శత్రువు నిర్మూలించుటచేతను ప్రదేశము పర్వతమయమగుటవల్లను బ్రిటిషు పురోగమనము మందముగా కొనసాగుచున్నది. ఇందులో ఆశ్చర్య మేమీలేదు. ముందు బ్రిటిషు కాలబలము పోవుచున్నది. వంతెనలు మొదలైనవాటిని సరిచేసి మార్గము సుగమమొనర్చిన తర్వాత బ్రిటిషు టాంకుదళములు నడచుచున్నవి. కొంత బ్రిటిషుసేన కాలినడకతో 32 మైళ్లు 32 గంటలలో ముందుకుపోయెను. ఇది చాలా అపూర్వమైన విషయము.

కలాబ్రియా పడమటి కోస్తాలో బగ్నారా సిల్లాను పట్టువడిన విధమునుగురించి రాయుటకు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నారు. బ్రిటిషువారు బగ్నారా పట్టణములో ఆకస్మికముగా ప్రవేశించిరి. జర్మనుల మరఫిరంగుల వరుసలు వారిపై నుండ్లు వ్రేల్చెను. త్వరలోనే వాటి శబ్దము మాటుమణిగెను. మరఫిరంగుల వరుసలను బ్రిటిషువారు నిర్మూలము గావించిరి. ఇటాలియను పైనికు లెవ్వరును పోరాడలేదు. ఒక్కతుపాకియైనను కాల్పకుండ లొంగిపోయిరి. సిల్లాలోని శత్రుసేన రెండు వైపులనుండి ఉపద్రవమునకు గురియయ్యెను. సిల్లా తూర్పు సరిహద్దుదగ్గ మాత్రమే పోరుజరిగెను. అందులో పాల్గొన్న శత్రుసైనికులు 40 మందికన్న యెక్కువమందికారు.

సిసిలీ ఇటలీల మధ్యనున్న సముద్రము బ్రిటిషు నౌకాదళ ఆధిపత్యమందున్నది. ఈ సముద్రమునుండి గా సిసిలీనుండి ఇటలీకి సప్లయిలను సైనికులను జేరవేయు నావలకు ఈ నౌకాదళము తోడుగా పనిచేయుచున్నది.

3 చేలమంది శత్రుఖైదీలు

ఇంతవరకు ఇటలీలో యుద్ధ ఖైదీలుగా చిక్కిన శత్రుసైనికుల సంఖ్య మూడు వేలైనప్పటికిని వీరిలో జర్మనులు చాలా తక్కువ. ఇటాలియనుసేనలకు యుద్ధముచేయవలెనను ఉత్సాహము ఏకోశీయనలేదు. బ్రిటి సహాయము లేనిది, జర్మనులపని చాలా కష్టముగానున్నది. అందువల్ల వారు పోరాడుటకు అంతగా పూనుకొనక, బ్రిటిషుసేన త్రోసికొనిరాకుండ నిరోధించుటకై వంతెనలను రోడ్లను పడగొట్టు శౌర్యములోనే ఎక్కువగా నిమగ్నులై యున్నారు. సప్లయిలు తొమున్న స్థలము చేరువరకు బ్రిటిషుసైన్యము ముందు అంగవేయుటలేదు.

ఇటాలియనుల సౌహార్దము

ఇటాలియను ప్రజలు బ్రిటిషువారిపట్ల అత్యంత సౌహార్దము కనబరచుచున్నారు. ఇటాలియను సైనికులు తమంతటతామేవచ్చి బ్రిటిషువారికి లొంగిపోవుచున్నారు. గొప్ప పేరు ప్రఖ్యాతులుగల ఇటాలియన్ జెర్నాల్లీ యరీసైనిక పటాలము పేస్కరోజులు పోరుటకు సమర్థమైయుండియు పోరుతేరుండనే బ్రిటిషువశమయ్యెను. ఒక కొండ మీదనుండి ఫిరంగులుకాల్చి బ్రిటిషుసేనను సముద్రతీరమున ధ్వంసముచేయగలియుండియు అట్లుచేయలేదు.

దక్షిణ ఇటలీఖాళీ?

దక్షిణ ఇటలీనుండి జర్మనులు వెడలిపోవుచున్నారని మొరాక్కో రేడియో చెప్పినది.

బ్రిటిషు విమానములు ఎవర్సాకోవువా ఫాల్మీయా పైటర్బోలపై బాంబులు వేసెను.

కనడా సైనికులను బ్రిటిషువారితో సమానమైన ప్రతాపము కనబరచి కొండలదారులలో చొరవచేసికొనుటలో గొప్పసామర్థ్యము వ్యక్తీకరించుచున్నారు.

మిత్రమండలికి ఇటలీమొర

లండను, సెప్టెంబరు 6:—

ఇటాలియను రేడియో నేడు రాత్రి బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వములనుద్దేశించి యిట్లు మొరపెట్టెను: "క్రొత్తగా ఏర్పడిన పరిస్థితుల కనువుగా నడచుకొనుటకు సిద్ధముగానే యున్నాము. మీరు మా దేశముయొక్క స్వాతంత్ర్యమును గుర్తింతురా? ఇటలీకి యింతవరకున్న సరిహద్దులకు భంగముకలిగింపకుండుటకు మిత్రమండలి యుద్ధాశయములలోను శాంతి ఆశయములలోను ఒకటి యగు? అట్లయినచో ఆ సంగతి మాకెందుకు తెలుపకూడదు? లేక ఇటలీలో కొంతభాగమును ఊడలాగికొనుటకుద్దేశించుచున్నారా?

నైతికముగాను భౌతికముగానుసమ్యమగు పరిస్థితులలో మమ్ము జీవితము గడపనిచ్చిన మాకు అంతేచాలు. మిత్రమండలి ఉద్దేశ్యం ప్రకారం యూరోపును పునర్నిర్మించుటకు తోడ్పడగలము. మరతులు కోరకుండ లొంగిపోవలెననుట, మానగరములపై బాంబులు వేయుట మా దేశముపై దండెత్తుట న్యాయముకాదు. మిత్రమండలి కోరినరీతిగా ఫాసిస్టు ప్రభుత్వమును కూలద్రోసిన తర్వాత మమ్ము ఇట్లుచూచుటలో సబబులేదు.

ఇటలీపై మరొకచోట దెబ్బ పడవచ్చును

ఒకవంక దక్షిణ ఇటలీలో యుద్ధము సాగించుచునే, మిత్రసేన సార్డీనియా కార్సికాలను ఆక్రమించి అచ్చటినుండి ఇటలీ కేంద్రభాగముయొక్క పడమటి కోస్తాపై దెబ్బ కొట్టవచ్చును. తూర్పు కోస్తాలో అపూలియా రాష్ట్రమునకును ఇట్టి గతియే పట్టవచ్చును. అపూలియాను ఆక్రమించిన ఏడ్రియాటిక్ సముద్రమును అదుపులో నుంచుకొనుటకు వీలు కలుగును.

సార్డీనియా కార్సికాలనుండి దక్షిణ ఫ్రాన్సుపై విజృంభించుటకును అవకాశమున్నది. ఈ దండయాత్రలు జరుగవచ్చునని జర్మను వార్తాసంఘము ప్రకటించినది. మిత్రమండలి క్రొత్త దండయాత్రలను ప్రారంభింపనున్నదని ఇటాలియను రేడియో కూడ తెలియజేసెను.

బెంగాల్ ప్రభుత్వ అసమర్థత

రాష్ట్రీయ స్వాతంత్ర్యము అంతమైనా ఆశ్చర్యములేదు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:—

బెంగాల్‌లోని అపార దుస్థితిని పోగొట్టడానికి భారతప్రభుత్వం యెంతవరకూ సాధ్యం చేసుకోవచ్చునని న్యాయశాస్త్రపండితులు పరిశీలిస్తున్నారు. రోజురోజుకూ మరణసంఖ్య పెరుగుతోందంటే బెంగాల్‌లోని దుర్భరస్థితిని అర్థంచేసుకోవాలి గాని రాజకీయ వివాదాలవల్ల ఈ దుస్థితి మరింత అధ్వాన్నమవుతోందని ఊరుకుంటే లాభం లేదు. కొన్ని వారాలుగా భారతప్రభుత్వం సరిపడ్డప్రమాణాన రోజుకు పదివేల టన్నుల చొప్పున ఆహారపదార్థాలను కలకత్తాకు పంపిస్తోంది. అదంతా యెల్లా ఖర్చుచేస్తున్నారూ అని భారతప్రభుత్వం అడిగితే బెంగాల్ ప్రభుత్వం ఆకుకు అందకుండా, పోకకు పొందకుండా సరుకుధానం చెబుతోంది. పౌరకధరల దుకాణాలు కొంతవరకు అసెంబ్లీసభ్యులకే కట్టబెట్టారనీ, ఏతత్ఫలితంగా అవసరమైనవాళ్లు ఇండ్లకుపోయే బదులు ఈ సామాన్యాలన్నీ దొంగమార్కెటులోకి చేరుతున్నాయని ఒక పెద్ద ఆరోపణ బయలుదేరింది.

భారతప్రభుత్వం బెంగాల్‌కు, ఇతరచోటు రాష్ట్రాలకు ఆహారపదార్థాలు కొనుక్కుందుకు పెట్టుబడి పెడుతోంది. ఇట్లా సహాయం పుచ్చుకొనే రాష్ట్రాలకు లండింగ్‌గా కొన్ని మరతులు అనువర్తింపచేసి కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను కొంతవరకు జాగ్రత్తపరచు. బెంగాల్‌లో గనుక త్వరలో పరిస్థితులు చక్కచేయలేకపోతే భారతరక్షణచట్టం 98 వ నిబంధనక్రింద రాష్ట్రీయ స్వాతంత్ర్యాన్ని అంతా మొదలించి ఆ అధికారాన్ని గవర్నరుకైనసంచేసుకోవచ్చు. ఇంతవరకు అంతే అవసరంలేదని వూరుకున్నారు.

అజ్మాయిషీ శాఖ

భారత రక్షణచట్టం 126 (ఎ) నెక్కను ననుసరించి రాష్ట్రాల్లో అజ్మాయిషీ, సొర స్వాం, కంట్రోలుకు కేంద్రానికి విరళమైన అధికారాలు ఉన్నయ్. త్వరలో బెంగాల్‌కు వీటిని అనువర్తిస్తా రనుకుంటున్నారు. మిత్రరాజ్యాలు వారి వారి నీడల్ని పోషించుటనే భారం వహించునట్లు చెయ్యాల్సిందిగ బ్రిటిషు ప్రభుత్వం తలుపవలసిందిగ భారత ప్రభుత్వం సిఫార్సు చేసింది. పంజాబుమంత్రి సర్ చోతూరాంగా రెన్నిపకటనచేస్తున్నా భారతప్రభుత్వం పంపిన వాగ్దానను సరిగ్గా వినియోగించుకొనలేకపోతున్నారట. అందుకే ఆవిమయమైప్రత్యేకంగా సంప్రదించటానికి శ్రీ వాస్తవాగారు సమావేశాన్ని పిలవారట. ఆహారశాఖ, సరఫరాశాఖల ఉద్యోగులు సమన్వయంగా పరిస్థితులు చక్కబరిచేందుకు ప్రత్యేకసిబ్బందిని శాఖను పెట్టే విషయమై చేయబడిన సిఫార్సును భారత ప్రభుత్వంవారాలోచిస్తున్నారు.

ఈ ఆస్ట్రేలియనుసేనలు పనక ఈనిప్పు నీ బియా యుద్ధములలో పాల్గొని పేరన్నికగన్నవి.

ఈ క్రొత్తసేనల పురోగమన ఫలితంగా లేలమీదనున్న 20 వేల జపాను సేనకు సుప్పకలుగుచున్నది. ఈ సేనకు సప్లయిలు పసిఫిక్ కష్టసాధ్యమునను. నావలమీద సప్లయిలు తెచ్చి దింపవలెను. లేదా మిత్రసేనలను భేదించి సప్లయిలను కొనిపోయి చేర్చవలెను. ఇవిరెండును సమాన కష్టనష్టములతో కూడిన శౌర్యములు.

అమెరికను ఆస్ట్రేలియను సేనలు కోస్తాలో దిగునపుడు జపానువిమానములు పడిన బాంబులవల్ల కలిగిన నష్ట మత్యల్పము. మాక్ ఆర్థరుగారు ప్రత్యేకముగా అమెరికను ఆకాశభటులు నిర్వహించిన శౌర్యములు తిలకించుచుండిరి.

అమెరికను సప్లయిలు

పైరృతి పసిఫిక్కు రంగములో ఆస్ట్రేలియా నుండి మిత్రసేనలు జపానువారిపై విజృంభించునని అమెరికా సంయుక్తరాష్ట్రాముల సహాయయుద్ధశాఖా మాత్యులను పాటర్సను గారు చెప్పియుండిరి. ఇప్పుడు అరువు కవులు పద్ధతుల మీద అమెరికా సంయుక్తరాష్ట్రములు ఆస్ట్రేలియాకు, యుద్ధ సామగ్రియు ఇతర సప్లయిలును, ఇదివరకు కన్న సుమారు మూడింతలు పంపుచున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములు తాను ఎంత సరకు పంపగలదో, అంతసరకు పంపితీరును.

మద్రాసు ఒక యుద్ధ నావను కొంటున్నది.

డబ్బును వృధాగా ఖర్చు పెట్టకండి.

మీ కూడబెట్టిన ధనాన్ని నావ కొనడానికి పంపండి.

డిఫెన్సు బాండ్లు కొని

మీ డబ్బుతో యుద్ధం చేయించండి.

కావలెను

సెకండరీ గ్రేడు ట్రెయిండు టీచర్లు

నెల 1-కి రు. 20/- జీతముపైన (కఱువు భత్యము గాక) కావలసియున్నది. పలయు వారు ఈ దినపత్రికకు వ్రాసికొనవలెను

బి. సుబ్బరాయుడు,
మేనేజరు.

కడప, 2-9-43 } శ్రీ శారదా నిలయం హైయర్ ఎలిమెంటరీ స్కూలు.

ప్రకటన

ఎలిమెంటరీ అండు సెకండరీ పాఠశాలలలోని ఉపాధ్యాయుల పదవులకు, స్త్రీలు, పురుషులనుండి, దరఖాస్తులు యీ నెలలో ఆగస్టు 29, 31 తేదీ నాడు యీ పత్రికలో ప్రకటించినట్లు 1943 సం॥ సెప్టెంబరు 5 వ తేదీవరకు గాక, 1943 సం. సెప్టెంబరు 20వ తేదీవరకు తీసుకొనబడును.

జిల్లాబోర్డు ప్రెసిడెంటు,
విశాఖపట్టణం.

నోటీసు

బెజవాడ డి॥ ము॥ కోర్టు ఫయిల్ O. S. 619/43

కృష్ణాజిల్లా నూజివీడు సబురిజిస్టాఫీసుల్కా లేమల్లెగ్రామం తాల్కా అన్యపు నీటి బంజరులో పుల్లరిమాఫీగా స్వంత పశువులను, మందపశువులను మేపుకుంటే వగైరా హక్కులు గ్రామరహితులకు కలవని declaration, Injunction వగయిరా పరిహారముల నిమిత్తమై రహితులందరి తరపున వడ్లమూడి నరసింహ్యంవగైరాలు రిప్రజెంటేటీవు (representative) గా యేర్పడి వారులుగానున్నా నందూరు వెంకటనరసింహ్యాచార్యులు వగయిరా మొఖ్యస్థాన్లు అందరు మొఖ్యస్థాన్ల తరపునయున్నా నందూరు పుల్లిగాడు అనే ఆంధ్రయ్య వగైరాలను సదరుదావా భూమిని బలాత్కారముగా సాగుచేయవలెనని ప్రయత్నించుచున్న ఆదిమాంధ్రులందరి తరపున representatives గా ప్రతివాదులుగానున్నా చేర్చి సి. పి. సి. 1 ఆ. రూలు కి ప్రకారం పర్మిషను నిమిత్తమై పిటిషను దాఖలు చేసినారు. సదరు పిటిషను 2-10-43 తేదీకి నోటీసునిమిత్తమై బాయిదా వేయబడియున్నది. గాన సదరువిషయమై యెవరికైనను ఆక్షేపణలున్నయెడల సదరు వాయిదానాడు పైకోర్టువారియెదుట హాజరై తెలియచేసుకొనవచ్చు. నని యిందుమూలముగా తెలియచేయడమైనది.

బెజవాడ 29-8-43 } డి. శ్రీనివాసశర్మ, వాద్దు అడ్వకేటు.

ఏలం నోటీసు

మద్రాసు కార్పొరేషను

కార్పొరేషను తాలూకు పనికిరాని పాత రికార్డులు, పాతకేయి వలసినవి, పాత రిజిస్టర్ల మీదినుంచి తీసివేసిన కార్డు బోర్డు అట్టలు, 14-9-43 వ తేదీన మధ్యాహ్నం గం. 3 లకు, రిప్పన్ భవనములలోని రికార్డు గదియందు యీ దినపత్రికలో ప్రకటించినట్లు కార్పొరేషను కమిషనరు పర్సనల్ అసిస్టెంటు గారిచే బహిరంగ యేలములో అమ్మబడును

(ఎ) పాత రిజిస్టర్ల మీదినుంచి తీసిన కార్డు బోర్డు అట్టలు (కొన్ని దస్తరి బోలుతో పైండుచేసినవి.)

(బి) అట్టలులేకుండ అన్ని పేజీలుగల రిజిస్టర్లు.

(సి) జనరల్ రికార్డులనుంచి బయటికి తీసేముందు గుర్తు పట్టబడకుండా వుండునట్లుగా చిన్న చిన్న తుంపులుగా చించివేయవలసిన పనికిరాని పాత రికార్డులు.

అమ్మకము యొక్క షరతులను మద్రాసు కార్పొరేషను రికార్డు కీపరువల్ల ఆఫీసుపని చేయు రోజులలో ఉదయం గం. 11 నుంచి సాయంత్రం గం. 4 ల లోపుగా యెప్పుడైనా తెల్సుకొన వచ్చును. అమ్మకానికి సిద్ధము చేయబడిన అట్టలకు, పైన తెల్పిన కాలములో యే రోజునైనా, అవసరమైతే పరీక్షించుకొనవచ్చును.

మద్రాసు, 4-9-43 } ఒ. పుల్లారెడ్డి, కమిషనరు.

సవాలేహం, మేహ పొడలకు

నాలుగుగంధితైలం

సవాలేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో సజీవయుధం.

20 తులా డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ భాద్రపద శు॥ నవమి 1943 సం॥ సెప్టెంబరు 8 బుధవారం

బు॥ న రా 12-18 జ్యేష్ఠ ఉ 7-39 మూ తె 6-33 వర్జ్యం మ 3-16 ల 4-48 కు.

శు॥ దశమి సెప్టెంబరు 9 గురువారం

శు॥ న రా 10-12 పూషా తె 5-8 వర్జ్యం 3-35 ల 5-5 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ భాద్రపద శు॥ అష్టమి మంగళవారము

ఆంగ్లో - అమెరికను నాయకత్వం

చర్చిలు ప్రధాని నిన్న హార్వర్డు విశ్వవిద్యాలయమున ప్రసంగించుచు సంగ్రామానంతరం ఆంగ్లో - అమెరికను సంయుక్త నాయకత్వమును గురించి తన యభిప్రాయములు సూచాయగ వెల్లడించెను. గత మహాసంగ్రామానంతరము గూడ ఇట్టినాయకత్వమునే నాంగ్ల దేశమున కొందరు సూచించిరి. కాని నాటి ఆంగ్ల-పరాసు నాయకుల రాజకీయ ప్రాయోజనమువలన నది సాధ్యము గాక పోవుటయేగాక ప్రెసిడెంటు విల్సను, ప్రెసిడెంటు రూజ్వెల్టు సంధి షరతులతో విసిగి స్వదేశమునకు మరలి పోవలసి వచ్చెను. అపుడు అమెరికా, జాతీ సమితి యందు చేరి రాకరించుట యొక్క ఉచితానుచితముల గురించి, ఇతర దేశములు యందే గాక, అమెరికా యందు గూడ భిన్నాభిప్రాయములు గలవు గాని, సమితియందు చేరుచో, ఇతరులు వివాదములను కొనితెచ్చి నెత్తిపై పెట్టుకొనినట్లగు ననియు, ఇతర దేశములు తమసలహాలను పాటించి ధర్మపథమున వర్తించునన నమ్మకము లేనపుడు—అట్టి సభ్యత్వము అమెరికాకు ప్రమాదకరమనియు, అమెరికా యందధిక సంఖ్యాకులపుడు భావించియుండిరి. చర్చిలు ప్రధాని నిన్న హార్వర్డు విశ్వవిద్యాలయమున గావించిన ప్రసంగమునం దీ తాటస్థ్య వైఖరి పరిశీలిత మగు విమర్శకు గురియైనది.

అమెరికా ప్రజలు "ఇతరుల వ్యవహారములలో జోక్యము కల్గించుకొనరాద"ను సిద్ధాంతమును వదలి, అంతర్జాతీయ సమన్వయందు పూర్తిగ పాల్గొనవలెననియు, సంగ్రామానంతరము అమెరికా బ్రిటనుతో గలసి "ప్రపంచ శాంతి రక్షణ భారము వహించుటకు సిద్ధపడవలె ననియు చర్చిల్ ప్రసంగమున హెచ్చరించెను. బ్రిటిషు అమెరికాజాతు లీవిషయమున కలసి పని చేయుచో, ప్రపంచమున ప్రతిరోధ ముండదని చర్చిలు నమ్మకము. ఇందుకు బ్రిటను తోడ్పాటును వాగ్దానమొనగుచు, అవసరమగునో, కాలక్రమమున నీయుభయ జాతులను ఒకే పౌరవర్గముగ పరిగణించు కొనవచ్చునని గూడ ప్రకటించెను. కొన్నివత్సరముల క్రిందట నైనచో అమెరికాప్రజల కీ సూచనలు విపరీతముగ గనుపించియుండెడి వనుటకు సందియము లేదు. తమ స్వాతంత్ర్యము నవహరించుట కిదియొకయెత్తని వారపుడు సంశయించి యుండుట సహజము. కాని గతపదిపత్సరములలో అమెరికా సంయుక్త రాష్ట్రములు ప్రకృతి సంపదయును, ఆర్థిక పారిశ్రామికశక్తియు విపరీతముగ పెరిగెను. దాని కనుగుణముగ సైనిక నౌకా విమాన బలములు గూడ హెచ్చినవి. వీనితో తమ స్వాతంత్ర్యము సంకటిక ముప్పు రాదని అమెరికా ప్రజానాయకులకు విశ్వాస మేర్పడినప్పటి నుండియు దూరదృష్టి గల అమెరికా ప్రముఖులు, బ్రిటను-అమెరికాలు ఏదో విధముగ నేకమై ప్రపంచమున నాయకత్వము వహించుట కెత్నింపవలె నని దెలుపుచుండిరి. అమెరికను నౌకాబల నిర్మాత యగు కెప్టెన్ మహాన్ అర్ధశతాబ్దము క్రిందనే అమెరికా ప్రజల కిట్టి సూచనలగావించిరి. అమెరికా కిపుడు, ప్రపంచమునం దేరాష్ట్రము నకును లేనంత నౌకా విమానబలములు గలవు. అపార మగు సైన్యము గలదు. కనుక, "ప్రపంచ నాయకత్వము"ను వహించుటకు వారిపుడీమాత్రము సంశయింప నక్కర లేదు. అందు చేతనే, ఇటీవల అమెరికానాయకులు సంగ్రామానంతరము ప్రపంచ వ్యవహారము నుండి వైనుకటివలె విరమించుకొనుటకు నుద్దేశము తమకు లేదనియు, అవసరమగు ఖడ్గబలముతో ప్రపంచశాంతిని రక్షించు భారమును వహించుటకు అమెరికా సిద్ధముగ నుండు ననియు పల్కుచుండిరి. కనుక ఈసారి చర్చిలు గావించిన సూచనలు ఫలప్రదములు గావని సంశయింప నక్కర లేదు.

సంగ్రామానంతరము అమెరికా ఆంగ్లదేశముల బాధ్యతను గురించి చర్చిలు గావించిన సూచనల నెవరును గాదనరు. సైనికబలము నందు రెండుదేశములతో సమానమైన దేశములు లేవు. వీరుభయులు కలసి వ్యవహరించునపుడు ప్రతిఘటింప గలవారుండరు. కాని అంతమాత్రమున ప్రపంచమున శాంతిసురక్షిత మగునని తలంచుట పొరబాటు. ప్రపంచమున శాంతి యేర్పడవలె ననినచో సమస్తజాతులకు సమాన స్వాతంత్ర్యము సమానావకాశము కుండవలెను. ఒక జాతి మరియొక జాతిపై ఆధిపత్యము చలాయించుటకును, బలవత్తర మగు జాతి దుర్బల జాతుల పీడించుటకును అవకాశము లున్నంతవరకు ప్రపంచమున శాంతి సాధ్యము గాదు. అంతర్జాతీయ సంబంధముల నీవిధముగ ధర్మసమ్మతముగ సంస్కరింపనంత వరకు కేవలము ఖడ్గబలముచే శాంతినెంత రక్షింప నెత్నించినను ప్రయోజనముండదు.

రాజప్రతినిధి కార్యసంఘం

శాఖాధికారాల మార్పు

ఢిల్లీ, సెప్టెంబరు 6:—

రాజప్రతినిధి కార్యసంఘ సభ్యుడైన సర్. జే. పి. శ్రీవాస్తవగారు తన కాలమంతను ఆహారసమస్యల విషయంలోనే విశేషించి పనిచేయడానికి వారికి అవకాశమును కలిగించే నిమిత్తం యిప్పుడు శ్రీవత్సవగారి వశంలో వున్న సివిలు డిఫెన్సు శాఖాధికారమును కూడా సర్ ఫిరోజ్‌ఖాన్‌నూన్‌గారు రేపటినుంచి వహిస్తారు. నూన్‌గారు రేపటినుంచి డిఫెన్సుశాఖకున్ను సివిలు డిఫెన్సు శాఖకున్ను కూడా అధికారిగా వుంటారు.

మధ్యరాష్ట్రాలలో మంత్రివర్గం

బొంబాయి, సెప్టెంబరు 6:—

మధ్యరాష్ట్రాలలో యిప్పుడు ఇం. ప్ర. చట్టం 93 వ సెక్షను ప్రకారం గవర్నరు ఇప్పుడు జరుపుచున్న పరిపాలనను తొలగించి మంత్రివర్గము నేర్పరచడమును గురించి ఆలోచించడానికి మండల సంఘం వారు నిన్నను ఒక సభను యేర్పాటు చేశారు. ఈ సభకు రాష్ట్రీయ అసెంబ్లీలో సభ్యులుగావున్న చేరారు వాస్తవ్యులమాత్రమే వచ్చారు. పీఠమండలసంఘంవారి సూచననూ ఆమోదించారు. మధ్యరాష్ట్రాలలో మంత్రివర్గమును యేర్పరచడం విషయంలో కాంగ్రెసుపార్టీ సభ్యులందరున్ను కూడా సహాయం చేసేలాను వారిని ప్రోత్సాహపరచే నిమిత్తం కాంగ్రెసుపార్టీ సభ్యులసభను యేర్పరచవలెనని కాంగ్రెసుపార్టీ డిప్యూటీ లీడరును మండలసంఘంవారు కోరుతారు.

భూమిశిస్తుకి బదులు ధాన్యం వసూలు

అడ్వయిజరు రామమూర్తి గారి సూచన

మరికొన్ని పురములందు రేషనింగు

మదరాసు, సెప్టెంబరు 7:—

విశాఖపట్నం, విజయనగరం, కోయంబతూరు, తిరుపూరు, ఈరోడు, పొలాచి, కాలికటు, కన్ననూరు, తెల్లిచరీ - ఈ పదినగరాలలోగూడ బియ్యం రేషనింగు అమలు జరుప ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరని అడ్వైజరు రామమూర్తిగారు నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగించుచు వెల్లడి చేసిరి. బెజవాడ మున్నగు పురములందుగూడ అధికారులు తగు ప్రారంభపు ఏర్పాటులు చేస్తున్నారు. కాని బియ్యంపంట అదనంగా (సర్‌ప్లసు) నున్న జిల్లాలందు యిప్పట్లో రేషనింగు ప్రారంభింపబడదనిరి. దత్తమండలములందు జొన్నలు రాగులు మున్నగునవి ఎక్కువ వాడుక. ఆ సరకు తగినంత ప్రస్తుతంలేదు. ఆదివచ్చేవరకు ఆ మండలములందు రేషనింగు ప్రారంభింప వీలుండదనిరి. ప్రస్తుతం రాయలసీమలో చిత్రదుర్గనగరములందు ఎంతసరకు అవసరమో లెక్కలు గైకొనబడుచున్నవి. జొన్నపైగా లేనందున వాటికిజరుగు బియ్యమే యితరజిల్లాలనుండి అవటికి పంపబడుచున్నవి. పై రాష్ట్రములనుండి దస్తున్న ఆహారధాన్యము లన్నియు గూడ విశాఖపట్నముజిల్లాకు రాయలసీమకు పంపబడుచున్నవనిరి. పంజాబునుండి కొద్దిగ బియ్యం వచ్చినవనిరి.

రాష్ట్రీయ పుడుకౌన్సిలునందు సుమారు 12 మంది అధికారేతర ప్రతినిధులు వివిధ జిల్లాలవారు నియమింపబడుదురు. జిల్లాలందు గూడ యిట్టి ఆహార సలహా సంఘములు నియమింపబడును. అదనపు పంట జిల్లాలలో యీ సంఘముల ద్వారా ఎవరివద్ద ఎంతసరకు దాగి యున్నదో తెలుసుకొని సరకు నిర్ణయించి ప్రభుత్వంవారు నెమ్మదైన పద్ధతిని కొనదలచిరి. అప్పటికి సరకు బయటకు రానపుడు డిఫెన్సు రూల్సు ప్రకారం బలవంతాన తీసుకొందురు.

"తగినంత సరకు ఒకేవిధమగు రకం, అట్టే యిబ్బందిలేకుండా సప్లయి చేయుటే రేషనింగు యొక్క ఆదర్శములు. ఇపుడు మదరాసులో ఒకనెలకు సరిపోవు సరకు నిలవయుండి 5 లేక 6 వారాలవరకు సరిపావునంత యుంచుటకు అధికారులు ప్రయత్నించు చున్నారు.

వివాహములకు అతిథి నిర్ణయం

రేషనింగు అమలుజరుగుచున్న పూర్లలో అన్ని మతములవారి వివాహాలకు 80 అతిథులకు, ఉపనయనమునకు 6 గురు, శ్రాద్ధములకు 4 గురు, అంత్యక్రియలకు 10 మందికి సరిపోవు ఆదరవు రేషను యిచ్చుటకు నిశ్చయించిరి, బక్రీదు, రంజాను, క్రిస్టమసు, ఈస్టరు పండుగులకు చెరి 6 గురికి అదనంగా యివ్వబడును. ఇంతకు మించి అతిథులను ఆహ్వానింపదలచినవారు తమ మామూలు రేషనులలో మినహాయించుకొని భోజనం పెట్టవలసియుండును.

ఇపుడున్న సరకు చెల్లిపోవలసియున్నది. గాపున, యింకను కొన్ని దుకాణములలో కొండోరకం బియ్యం విక్రయిస్తున్నారు. కాని, యీసెలాఖరులోగా అన్నింటా మంచిసరకే విక్రయించే యేర్పాటులు చేయబడును. పచ్చిబియ్యంలో జి. ఇ. బి. 24 కూడ లెప్పించదలచిరి.

మరలలో ఒకేసారి పాలిషుచేయుట పూర్తిగ చేసినచో ఆరకం బాగానే యుండనియు, ఒకేసారి కూడ పూర్తిగ పాలిషు చేయనిబియ్యం కొన్నిదినముతి ఆయినను యు, ఇనస్పెక్టరులు ఆ విషయమయి తణికి చేయుచున్నారనియు, ఒకేపాలిషు సరకు సంతృప్తికరంగా లేకున్న రెండుసారులు పాలిషుచేయించుటగూర్చి ఆలోచింతురనియు అడ్వైజరుగారు తెలిపిరి. ప్రస్తుతం హార్బరులో పనిచేయు కూలివారికి రేషను యొక్క పనచేయ నిశ్చయించిరి. క్రమేపి యితరకూలిజనంగూర్చి గూడ యోచింతురు.

పరిసరప్రాంతాల రేషనింగు

మదరాసు నగరానికి 5 మైళ్లలోపు గ్రామాలందు మదరాసునగరంపై ఆధారపడియున్నవానియందుగూడ వచ్చేనెల ప్రారంభంనుండి రేషనింగు ప్రారంభింప జిల్లా కలక్టరుగారు తగు యేర్పాటులు చేయుచున్నారు.

ధాన్యశిస్తు

అడ్వైజరు రామమూర్తిగారు 12 వ తేదీన తంజావూరు తిరుచునాపల్లి మధురమున్నగు కాలేకి డెల్టాజిల్లాలకుపోయి తిరిగి మదరాసునకు 20 వ తేదీని రానున్నారు. అనంట జిల్లాకలక్టరులతోను, మిరాసిదారులతోను, జిల్లా ఫుడుకౌన్సిలుతోను ధాన్యం సప్లయిగూర్చి చర్చించెదరు. ఆ డెల్టాలో పండునటువంటి కురువై (మూడునెల్లపంట) అంతా ప్రభుత్వమువారు కొనే యేర్పాటులు చేయుచున్నారు.

భూమిశిస్తు నగదు రూపమునగాక, అనుకూలముగా నుండే చోట్ల చిన్న భూస్వాములకు యిబ్బందిలేని పద్ధతులపై, ధాన్యము రూపములో కొనే యేర్పాటులు గూడ చేయవలచిరి. ఈ విషయము గూడ వీరు యిందుకు సంబంధించిన నారందరితో చర్చించెదరు.

మదరాసులో రేషనింగు యేర్పాటులను గూర్చి తమకు అధికారరీత్యా యింకా రిపోర్టులు రాలేదనియు, పత్రికలలో ప్రకటింపబడు చున్నంతవరకు రేషనింగు సంతృప్తికరముగానే అమలు జరుగుచున్నదని బాబించుచున్నాననియు తెలిపిరి. బియ్యము భాలవకి థీతి మదరాసు వాసులకుండ సవసరము లేదనిరి.

జర్మనీపై విమానదాడి

మాన్చీము, లడ్విగ్సహేలెను పట్టణాలకు అపారనష్టం

లండన్, సెప్టెంబరు 6:—

బ్రిటిషు బాంబర్లు అధికసంఖ్యాకముగా నిన్నరాత్రి మాన్చీము లడ్విగ్సహేలెను పట్టణాలను కడుతీవ్రముగా బాంబుచేసెను. 34 బాంబర్లు ఒకపోరాటవిమానము కన్పించలేదు. ఈ పట్టణాలు ఆయుధసామగ్రికి ముఖ్య కేంద్రము. బాంబుదెబ్బలవల్ల ఆ పట్టణాలలో అపారనష్టం కలిగెనని మొదట అందిన వార్తలు తెలుపుచున్నవి.

15 వేల టన్నులు బరువుగల పెద్దబేలు బాంబులు చిన్నబాంబులు నిన్నరాత్రి యీ పట్టణాలమీద వేయబడెను. కనీసం 11 జర్మను విమానాలు ధ్వంసమైనవి. అక్కడ చెలరేగిన గొప్పమంటలు 180 మైళ్ల దూరంవరకు కన్పించుచుండెను. పట్టణముపై సుమారు 4 మైళ్లు ఎత్తుగా పొగ లేచెను. ఈ దాడి 65 నిమిషములసేపు జరిగెను.

జర్మనువార్తా సంఘ ప్రకటన

లడ్విగ్సహేలెను మాన్చీములపై బ్రిటిషు విమానాలు నిన్నరాత్రి దాడి సలిపెననియు లక్ష్యాలకు తీవ్రముగా బాంబు దెబ్బలు తగిలెననియు జర్మను వార్తా సంఘము ప్రకటించెను.

మాన్చీమునగరముపై యింతకు పూర్వము 58 దాడులు జరిగి యుండెను. మాన్చీములో అనేక ఆయుధ కర్మాగారాలు, విమాన ఇంజనుల ఫాక్టరీలు, జలాంతర్గాములు టాంకుల ఫాక్టరీలు కలవు. లడ్విగ్సహేలెను ముఖ్యమైన కెమికలు వర్క్సుగల కేంద్రము.

ఫ్రాన్సు బెల్జియములమీద బాంబులు

రైనులాండులో లక్సెంబు ఉత్తరఫ్రాన్సు బెల్జియము హాలెండులలో విమానాశ్రయాలు కూడా బాంబుచేయబడెను. బొలోనుపేవుపై మనవిమానాలు తీవ్రంగా బాంబులు వేసెను.

దక్షిణ జర్మనీమీద బాంబులు

దక్షిణ జర్మనీలోగల పుల్టెంబర్గు బేడెనులమీద యీవారం అమెరికనుబాంబర్లు దాడి సలుపవచ్చెననియు తీవ్ర విమానయుద్ధము అప్పటికి యింకా చెలరేగుచుండెననియు జర్మను వార్తాసంఘము దెలిపెను. అమెరికనువిమానాలు రూబెన్ మీదకూడా దాడి జరిపెను.

7 శత్రుజలాంతర్గాముల ముంపు

బిస్కే అఘాతమున బ్రిటిషునావల విజయం

లండను, సెప్టెంబరు 6:—

అడ్మిరాల్టివైమానికశాఖ సమిష్టిప్రకటన యిట్లు దెలుపుచున్నది.

ఇటీవల బ్రిటిషునావలు విమానాలు అమెరికను విమానాలతో కలసి బిస్కే అఘాతములో వ్యవహరిస్తూ 7 శత్రు జలాంతర్గాములను ముంచగల్గెను. ఒకేసమయమున యిన్ని జలాంతర్గాములు ముంచుట నొప్పువిజయమనవలెను. బ్రిటిషు నావలు సండర్లాండు విమానాలు శత్రు జలాంతర్గాములపై దెబ్బతీసెను. శత్రు జలాంతర్గాములు సంధ్యవేళలుస్తూ విశేషముగా ప్రతిఘటన నొడగెను. మన విమానాలు అత్యధిక క్రింద్రుగా ఎగురుతూ ఆ జలాంతర్గాములను దెబ్బకొట్టి 7 శత్రు జలాంతర్గాములు ముంచే ఘనకార్యమును సాధించగల్గెను. శత్రు జలాంతర్గాముల నాశనము కొందరు మునిగిపోయిరి. రెండు జలాంతర్గాములలో జీవముతో నుండినవారిని మన నావికులు కైదు పరిచారు.

స్థానికసంఘాల ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

అహమదాబాదు, సెప్టెంబరు 6:—

గుజరాతులో, కొన్నిలోకలబోర్డులకు మున్సిపల్ ఎన్నికలను జరపవలసిందని బొంబాయి ప్రభుత్వంవారు ఉత్తరువుచేసినందున యీ సంఘాలకు యెన్నికలకు కాంగ్రెసువారిని అభ్యర్థులనుగా నిలుపవలెనని కాంగ్రెసుపార్టీ వారు నిశ్చయించిరి.

లక్షపూర్తి చెయ్యాలి

సర్ విజయా విన్నపం

చెన్నపురి, సెప్టెంబరు 7:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయాగా రీక్రింది ప్రకటన చేస్తున్నారు:—

రాయలసీమ క్షామనివారణకు విరాళాలు వచ్చించే విషయమై నేను శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారితో సంప్రదించాను. మా సంప్రదింపుల ఫలితంగా ఆంధ్రమహాసభ కార్యసంఘ సమావేశం మద్రాసులో ఈ నెల 19 వ తేదీ ప్రాంతాల జరిపి ఈ విషయమై తీసుకోగల్గినట్లు చెయ్యదలచాం.

నేను అత్యవసర కారణాలవల్ల ఇవాళ మెయిలులో విజయనగరం వెళ్లటం తప్పనిసరి అయింది. 19 వ తేదీ ప్రాంతాల మళ్లీ మద్రాసు చేరుకుంటాను.

క్షామనిధి లక్షపూర్తి చెయ్యాల్సిందిగా మిత్రులకు ఆంధ్రప్రజలకు విన్నవిస్తున్నాను.

మద్రాసులో రెండ్రోజుల్లో క్షామనిధికి కొన్నిచోట్ల ప్రదర్శనములు జరుప ఏర్పాట్లు జరుగుచున్నవి.

రాకపోకలు

మదరాసు, సెప్టెంబరు 7:—

పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు యల్. వి. గ్యాసన్‌గారు నిన్నరాత్రి ఉదకమండలానికి వ్యవసాయ డైరెక్టరు శ్రీ పి. హెచ్ రామరెడ్డిగారు హూస్పేటకు వెళ్లిరి.

సర్ యస్. రాధాకృష్ణన్‌గారు నిన్నరాత్రి బొంబాయినుండి చెన్నపురికివచ్చిరి.

నాగపూరు రిజర్వ్యూ కమిషనరు శ్రీ పి. యస్. రావుగారు నిన్నరాత్రి నాగపూరునుండి చెన్నపురికి వచ్చిరి.

గుడిశెకూలిపండునమగ్గురి మరణం

రాయపేటలో ఒక పూరిగుడిశె కూలిపోయి యిరువురు పురుషులు ఒక స్త్రీ చాకలివారు 5 వ తేదీ రాత్రి చనిపోయిరి. 14 సంవత్సరాల బాలుడు గాయపడి ఆస్పత్రిలో చేరెను.

కీ॥శే॥ ప్రధానరు కుప్పస్వామిశాస్త్రిగారు

మహామహోపాధ్యాయ ఎస్. కుప్పస్వామిశాస్త్రిగారు (64) కొన్నిసెలలాయి జబ్బుగానుండి 5 వ తేదీన గణపతి అగ్రహారంలో స్వగృహమున కాలధర్మము నొందిరి.

గత 25 సంవత్సరములనుండి వీరు యీ రాష్ట్రమున సంస్కృతవిద్యావ్యాప్తికి మూలాధారముగ నుండిరి. 1906 నుండి 1910 వరకు మైలాపూరు సంస్కృత కళాశాల ప్రిన్సిపాలుగను 1914 వరకు తిరువాడి సంస్కృత కాలేజి ప్రిన్సిపాలుగను, తరువాత ప్రెసిడెన్సీకాలేజీలో సంస్కృతపండితులుగను 1914 నుండి తరి వరకు ప్రభుత్వము వారి ఓరియంటల్ వ్రాతలిపి గ్రంథాలయం స్పెషలుగనుండిరి. మదరాసు విశ్వవిద్యాలయమునందు పరిశోధకశాఖ అభివృద్ధికి వీరెంతయు పాటుబడిరి. మదరాసునందు సంస్కృతం కళాశాలను వీరు స్థాపించిరి.

ఉప్పాడ గ్రామాలలో బియ్యము కరువు

ఆంధ్రవాణిజ్య సంఘ కార్యదర్శిగారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి యీ దిగువ విషయాలు తెల్పుచు వ్రాసిరి:—

తూర్పు గోదావరిజిల్లా ధాన్యము అదనముగా పండే జిల్లా యని ప్రభుత్వమువారు లెక్కలలో వ్రాసుకున్నను, పిఠాపురము తుని తాలూకాలలో పంట తక్కువేనియు, ఉప్పాడ మున్నగు 10 గ్రామాలు సముద్రతీరాన యున్నవాటిలో సాగులేనేలేదనియు ఉప్పాడ చేనేత వర్తక సంఘమువారు తెలుపుచున్నారు.

ఈ గ్రామాలలో చేతగాండ్రు పల్లెవారు ఎక్కువగ నున్నారు. తిండి కొరతపడుటలో వారి వృత్తులు పోతున్నవి. కరవుస్థితి మించిపోయి చెంగాలు స్థితిరాకుండా యితర తాలూకాలనుండి ఆ గ్రామాలకు ఆహార పదార్థములు పంపబడేటట్లు ప్రభుత్వమువారు ఏర్పాటు చేయాలి.

ఉద్యోగులమార్పులు

రావుసాహేబు జి. ఆర్. దేవరాజయ్యంగారు నెల్లూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు మదరాసు హార్బరు ఎ. ఆర్. పి డిప్టీకమిషనరుగ మార్చబడిరి.

రావు॥ సాహెబు ఎం. కృష్ణయ్యశెట్టిగారు నెల్లూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటుగ నియమింపబడిరి.

లిబరేటరు మేనేజరు గాయపడెను

ఈవారం ఉదయం పాంటురోడులో ఒక ట్రాము మోటారుబండ్లు డీకొన్న ప్రమాదమున లిబరేటరు మేనేజరు రామనాథన్ గారికి (22) గాయాలు కలిగెను. అతడు చికిత్సకై జనరలు ఆసుపత్రిలో చేర్పబడెను.

సిపాయిల బిడ్డలకు విద్యాసౌకర్యము

సైన్యంలో, నౌకాదళంలో, విమానదళంలో చేరిన సిపాయిల బిడ్డలకు ఆర్థికులకేగాక పెంపకం బిడ్డలకుగూడా విద్యాసౌకర్యములు యివ్వాలని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి.

NOTICE

INDIAN POSTS AND TELEGRAPHS Dept.

A COMPETITIVE EXAMINATION for recruitment to the services of telegraphists, clerks, sorters and telephone operators of the Indian Posts and Telegraphs Department in the Madras Presidency (including Indian States) will be held at various centres on Saturday the 27th November 1943.

2. Applicants must not be less than 19 years and not more than 21 years of age on the date of the examination, i.e., the date of birth should be between the 28th November 1922 and the 7th November 1924. In regard to Muslims, members of the other minority communities and scheduled classes (Depressed classes) the upper age limit is 22.

3. The minimum general educational qualification required for admission to the examination is a pass in the Matriculation or equivalent examination. Candidates who are qualified for admission to the clerical services under the Madras Government will also be admitted.

4. Candidates for appointment as telegraphists and clerks in the Office of the POSTMASTER-GENERAL, Dead Letter Office, Telegraph Offices, Telegraph Engineering Offices and the General Post Office Group, Madras, should be domiciled in the Madras Circle. For appointment as clerks in Post Offices, other than the General Post Office Group, there are six units of domicile, each unit comprising of several districts and also Indian States. The details of these domicile Units and the district or districts or States which are included in each unit will be furnished along with the application form. Candidates for appointment as Telephone Operators, R. M. S. Sorters and Clerks should be domiciled in the Revenue district or districts or the Indian State or States in which the recruiting Unit is located. Anglo-Indian candidates are exempted from the domicile condition and are eligible for appointment throughout India irrespective of the place of their domicile. Sons, daughters and dependants of permanent departmental employees are also exempted from this condition for appointment in the particular unit where the employee is serving or last served.

5. No exemption from the conditions prescribed in paras 2 to 4 is admissible, in any circumstances.

6. Some vacancies are reserved for the Minority Communities as approximately particularised below:—

in the cadre of Telegraphists.	Anglo-Indians and Domiciled Europeans (18) Muslims (3) Other Minority Communities including Indian Christians (1)
In Other Cadres.	Muslims (42) Other Minority Communities (including Anglo-Indians, Domiciled Europeans and Indian Christians) (27)

7. All the vacancies announced are temporary for the duration of the War and the claims of the selected officials for permanent appointment in the department will be considered after the War along with candidates with War Service.

8. Other particulars and printed forms of application and the Recruitment Rules will be forwarded on receipt of a fee of Re. 1/- which should be sent by a crossed Indian Postal Order payable to the Postmaster-General, Madras from the Mount Road Post Office. Applications in the prescribed form only will be considered and they must be received in the office of the undersigned by the 8th October 1943 at the latest. Applications received after that date will be ignored.

9. Applicants should superscribe covers containing their application with the word "Application for Appointment."

10. Applications should be addressed to the POSTMASTER-GENERAL, Madras.

POSTMASTER = GENERAL,
MADRAS.

కర్నూలులో రేషనింగు

చుట్టుప్రక్కపల్లెల ప్రజల ఇబ్బందులు

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, సెప్టెంబరు 6:—

కర్నూలులో యీ నెల మొదటితారీఖు నుండి రేషనింగు ప్రారంభింపబడినప్పటికిన్ని సక్రమముగా అందరికి కార్డులు యింతవరకు చేరలేదు. ప్రతినిత్యము కార్డులు లేదనియు బియ్యము దొరుకుటలేదనియు ప్రజలు తహశీల్దారుగారు, సిప్లయిటీ కలెక్టరు, కలెక్టరుగారి యిండ్లచుట్టు తిరుగుచున్నారు. అధిగాక కర్నూలుకు సమీపమున నుండు పరిపండ్రెండు పల్లెలవారు యితిహపూర్వం కర్నూలుకునచ్చి పాలు, పెరుగు మొదలగునవి విక్రయించి ఆహారపదార్థములు బజారులోకొని తీసుకొని పోవుచుండిరి. రేషనింగు యీ పట్టణములో ప్రవేశపెట్టబడిన పిదప యీ ప్రజలందరికి తిండివస్తువులు దొరకుటలేదు. మొన్నటిదినం కర్నూలుకు అదనమీపములో నుండు తొండ్రపాడు ప్రజలు జిల్లాకలెక్టరు దగ్గరకు వెళ్లి తమ కష్టములను తెలుపుకొనగ వారు విచారణచేయుటకు డిప్యూటీకలెక్టరును ఉత్తరవు పంపిరట. అయితే ప్రజలసమక్షం యింతవరకు ధాన్యము పంపకపోవుటలేదు. యీ అగచాట్లు యింకా పదిపల్లెలవి యున్నవి.

కిరసనాయిలుకు కూడ ఊరిలో కార్డులు పంచిపెట్టబడెను. కిరసనాయిలు కార్డులలో డిపోల నెంబర్లుమాత్రం వేసియున్నది గాని ఆ డిపోలు యెచ్చట నున్నదో ప్రజలకు తెలియక కష్టపడుచున్నారు.

ధర్మవరములో కిరసిను రేషనింగు

ధర్మవరం, సెప్టెంబరు 7:—

ఈనెల మొదటితేదీ నుండి యీ యూరికిరసిను నూనెకు రేషనింగు ప్రారంభింపబడినది. గ్రామమును కొన్ని వార్డులుగా విభజించి యున్నారు. ఈ వార్డులవారు తమ కేర్పరుపబడిన అంగట్లవారి నుండి నూనె తెచ్చుకొనవలెను. నెలకు ఒక్కొక్క యిటికి 1 సీసాకు తక్కువలేకయు ఉద్యోగులకు విద్యార్థులకు ఒక్కొక్క సీసా హెచ్చుగా నీయబడును. మొత్తముపై 8 సీసాలకంటె ఒకయింటికి హెచ్చుగా వచ్చునట్లులేదు. ఈ నెల 15 వ తేదినుండి రేషనుకార్డు లీయబడును. ఒక నెల యి విధానపు ఫలితముల నధికారులు పరీక్షింతురని తెలిసినది.

మదనపల్లిలో బియ్యం రేషనింగు

మదనపల్లి, సెప్టెంబరు 8:—

పల్లెలలో బియ్యమును ఆహారధాన్యమును దొరకక ప్రజలు ఇబ్బందిపడుచున్నారని ఈవరకే ప్రకటింపబడెను. ప్రభుత్వమువారు ఇప్పుడు పల్లెటూరివారికిగాను ఈ తాలూకాలో 18 డిపోలను స్థాపించి వీరి ద్వారా గ్రామోద్యోగుల పరిశీలనక్రింద బియ్యమును అమ్మించుచున్నారు. రివిన్యూ ఇన్స్పెక్టర్లు అప్పుడప్పుడు వీనిని తనిఖీ చేయుచుందురు. సోమవారము, గురువారము మాత్రం ఇట్లు అమ్ముదురు.

మదనపల్లిటౌన్‌లో బియ్యానికి రేషనింగు ఏర్పాటుచేసియున్నారు. ఇంటింటికి కార్డులు ఇచ్చియున్నారు. బియ్యం అమ్ముకము లో ఆపరేటివ్ స్టోర్సువారు తమ తాలూకు డిపోలద్వారా ఏర్పాటుచేస్తున్నారు. పెద్దవారికి దినానికి రెండు సాలిగెలను ఆళాపులు చిన్నవారికి అందులో సగమును ఇస్తున్నారు.

చీరాలలో వంటచెరకు ధర

చీరాల, సెప్టెంబరు 8:—

చీరాలలో అకస్మాత్తుగా మొన్నటి నుండి వంటకొట్టిన కట్టెలకు (వంట చెరుకుకు) ధర విపరీతముగా పెరిగినది. చీరధర పూర్వము 9 మణుగులపట్టు రు 2-12-0 లు ఉండేది. యిప్పటిధర 4-0-0 రూపాయలకు పెరిగినది. అనగా టన్ను 1 కి 40 రూపాయలు ధర ఉన్నది. ప్రక్కగ్రామాదులలో టన్ను 1 కి 22 రూపాయలు ధర ఉన్నది.

నిడదవోలులో ధాన్యం కొనుగోలు

నిడదవోలు, సెప్టెంబరు 8:—

నిన్న రాజమండ్రినుండి డైరెక్టరు పర్చేజింగు ఆఫీసరుగా శ్రీచుటకువచ్చి, స్థానిక వర్తకులవద్ద ఏకువేల మణుగుల జొన్నలు ఖరీదుచేసి, కర్నూలుజిల్లా తుగ్లీ, బళ్లారి, ఎనుమతి చేయుంచినట్లు తెలియుచున్నది. ధరలోగడ నిర్ణయించినట్లు మణుగు 1 కి రు. 6-14-6 చొప్పున కొనబడెను.

నిడదవోలు, సెప్టెంబరు 4:—

నిడదవోలులోని గోదావరి కోఆపరేటివు సెంట్రలు స్టోర్సువారు మద్రాసు రేషనింగు పారిశ్రామిక సంఘంవారిచే తయారుకాబడిన స్టాండర్డు గుడ్డను కొన్నారని, నేతిబండి అమ్ముయుండిరి. ఇచ్చటకు వచ్చిన ప్రతిగుడ్డపైన గవర్నమెంటువారు వేసినసీలుగలదు.

పత్తికొండతాలూకాలో దుర్భరక్షామము

వంటలన్నిటి అసంతృప్తికరంగ వుంది

(మా విలేఖరుల వద్దనుండి)

పత్తికొండ, సెప్టెంబరు 4:—

గతేడు 29,30,31 తేదీలయందు కొన్నిచోట్ల గొప్పగను, కొన్నిచోట్ల కొద్దిగను వర్షమువచ్చినది. ఈ వర్షమునకే పంటలు పూర్తియగునని నమ్మకములేదని రైతులనుచున్నారు. కొన్నిచోట్ల పూర్తిగా పైరులు యెండిపోయినవి. కొద్దిగా నిలచినది మాత్రము ప్రొద్దుపోనివాని జోటిలోనీళ్లుబోయినట్లు, పైరులు పచ్చగ గనుపడుచున్నవి. ఇంతేగాక ఈ పంటలవల్ల వీదలు రక్షింపబడుటకును ఆశలేదు. అందాజుగా లెక్కించ యేనాల్గు, ఆరు అణాలకన్న నెక్కువగా పండునట్లు లేదనుచున్నారు. ఇకముందు వల్లధూములలో వేయుపత్తి, తెల్లజొన్న పంటల విషయము తెలియదు—ఇప్పటికి ప్రభుత్వమువారు ఈ తాలూకాలో కి పోట్టు ఫ్యామిన్ క్యాంపులు పెట్టినారు. పనులు జరిపించుటకు సాధ్యమైనంతవరకు ధాన్యమును క్యాంపులలోనగల కూలీలకును పిల్లలకును పోషణలేకుండా అందుబాటునట్లుచేయుచున్నారు. అయితే ఈ వర్షముతోనే ఫ్యామిన్ పనులు నిల్చునురని వదంతి జనులవాడుకు భయపెడుచున్నారు. ఈ నెల ప్రారంభమునకే దేవనకొండ ఫ్యామిన్ క్యాంపు క్రొత్తగా ప్రారంభించినారు. కర్నూలుజిల్లా కలెక్టరుగారు ధాన్యమును ప్రతిఫ్యామిన్ క్యాంపులకు సరఫరా సమృద్ధిగా సేయించుచున్నారు. తిండిలేనికారణమువల్ల కూలిపనులను పోలేని దీనప్రజలు అడవులు దిరుగుచు ఆకులలములను దిని తిరుగుచున్నారు. పూరిళోనుండి పశువులు వెలవలికి పోవుటకు సాధ్యముగాకున్నది. పశువులకు గడ్డిలేదు.

బియ్యం సరఫరావిషయమై కో-ఆపరేటివ్ సంఘ నిర్ణయం

కర్నూలు, సెప్టెంబరు 4:—

పత్తికొండ కో-ఆపరేటివు సొసైటీ యొక్క సాధారణసమావేశము సోమవారము సాయంత్రం జరిగినపుడు సొసైటీలో సభ్యులుగా నున్నవారికి ప్రతినెల కోటాబియ్యము యిచ్చినపిదపనే యితరులకు యివ్వవలసిన తీర్మానము గావించిరట. సభ్యులలో నొకరు పైతీర్మానమును ఖండించుచు ఒక నెల కోటాను ప్రతిసభ్యుడు ఒకేతూరి తీసికొనుచు అందులో ప్రభుత్వకార్డులకూడ యిచ్చి యిచ్చి చేసిన పిదప నగరంలోని 8000 మంది ప్రజలకు యేమియు మిగులదనియు, హోల్‌సేల్ డీలర్లు చిల్లరవర్తకులకు ప్రజలను పంపుచుంటి వారికి కూటికిలేక చేసినవారమగుదమని నొక్కి చెప్పిరట. కాని సభ్యులు విందున తీర్మానమునకు అనుకూలురు 16 మంది వ్యతిరేకముగా 8 మంది యుండినందున తీర్మానము ఆమోదింపబడెను.

పత్తికొండ ప్రముఖులు నొకరిని యీ విషయమై ప్రశ్నించగా ప్రస్తుతం స్టోర్సులో పెద్దలకు 2 అణాలు బియ్యమును, పిల్లలకు ఆణాబియ్యము యిచ్చుచున్నారనియు, ఇదిచాలక వందలాదిప్రజలు యీతనట్లు దేరారుటకు, తమకు మొదలునవని తిని బ్రతుకుచున్నారనియు సొసైటీలోనున్న 1500 మంది సభ్యులు ఒకేతూరి ఒక నెలకోటాను తీసికొనియిలేదని ప్రజలకు పంచిపెట్టనచో ప్రజలకు యేమి మిగులదనియు వీరు అన్నారు.

రథమును తాల్చి కొరవంట్లు చేసినవారి అరెస్టు

పత్తికొండ, సెప్టెంబరు 4:—

పత్తికొండ తాలూకా కప్పట్రాళ్ల గ్రామములో శ్రీ కొలుట్లస్వామిరథమును కొద్దికాలము క్రిందట కాల్చి అందునగల ఇనప కడ్డీలు మున్నగునవి తీసుకొని కమ్మరి అయ్యప్ప అనువాడు రైతులకు నేద్యపు కొరకు టన్నుగాజేసి అమ్ముచుండగా కోటకొండ గ్రామస్థులు కొరవుట్లు సామానులను పట్టుకొని రిపోర్టు జేసినట్లున్ను కమ్మరి అయ్యప్పను పోలీసువారు అరెస్టుజేసి పత్తికొండ సబ్‌జైలులో నుంచినట్లు వార్తవచ్చినది.

సన్యాసివేషంతో మోసగించినందులకు శిక్ష

తిరుపతి, సెప్టెంబరు 5:—

చంద్రగిరి ఆడిషనల్ మేజిస్ట్రేటు గారు పి. పూన్. స్వామి అనే, వకపాణి శెట్టి గారికి 3 సం॥ కఠినశిక్ష రు. 250 అపరాధమును, కట్టనిపక్షమున 6 నెలల కఠినశిక్షయు విధించిరి. ఇతడు సన్యాసివేషముకాల్చి అనేకులను యేమార్చుచుండెనని పోలీసువారు ఇతనిపై నేరంమోపిరి.

శ్రీ॥ శ్రీ॥ వెన్నరాజు లక్ష్మీపతిగారు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 2:—

తెలుగు కవులున్నూ, విద్వద్రాయాళ ఎలిసెంటరీస్కూళ్లలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీ వెన్నరాజు లక్ష్మీపతి పంతులుగారు కొద్దిరోజులనుండి జ్వరపీడితులై నిన్న అకస్మాత్తుగా దివంగతులైరి. నేడు యిచ్చటి దుకాణములు, మిల్లులు మూయబడెను.

రాయలసీమ అభివృద్ధి

సర్ విజయాగారికి ఉత్తరాంధ్రులకు కృతజ్ఞత

సర్ విజయాగారికి ఉత్తరజిల్లాల ఆంధ్రులకు కృతజ్ఞత తెలుపుచు బళ్ళారి ప్రముఖులు శ్రీ భాస్కరపంతుల రామచంద్ర శాస్త్రి శ్రీరామ రాజగోపాలశెట్టి ఎ. సుబ్రహ్మణ్యం కాకర్లశోట తిమ్మప్పచౌదరి గార్లీ క్రింది ప్రకటన గావించు చున్నారు:—

రాయలసీమవారి భాగ్యము వృద్ధిపరచుటకు శ్రీ సర్ విజయాగారు బద్ధకంకణులై యుండుట మా కెల్ల లన్నియు పథమునునని దృఢముగా విశ్వసించినాము. నిధిని స్థాపించి విరాళములను ప్రోగుచేయుటతో తృప్తిపడక ఇచ్చటి పరిస్థితులను విశదముగా తెలుసుకొనుటకై అనుభజ్ఞులైన బి. రామచంద్రారెడ్డి గారి యాజమాన్యమున ఒకవుప సంఘమును సర్ విజయాగారు పంపిరి. పైయుపసంఘము ఆ యా ప్రాంతీయ ప్రముఖులతోడనూ ఉన్నతోద్యోగులతోడను సంప్రదించి, ఆ యా ప్రాంతముల క్షామ బాధా పరిస్థితులను గూచి వాస్తవ నిర్ణయములనుకు అభిప్రాయ చేసినది. అందు నీటివసతులగు తుంగభద్రా, కుముద్వతి, సంగమేశ్వరనదులకు ఆనకట్టలను కట్టుట, పెద్ద పెద్ద చెరువులు మరమ్మతు చేయించుట, గ్రామములందు సంతలు, మిట్టప్రదేశములు సమరు చేయుటకు, గ్రామ పరిశ్రమాభివృద్ధి జరుగవలసిన పనులు, యీ క్షామ కూలీలను పుపయోగించి సార్థకమైన పనులను సూచించియున్నారు. సర్వజనులకు సమ్మతమైన ఈ కార్యములకై ప్రభుత్వమువారి యుదారసహాయము బడయ వారితో సంప్రతింప, శ్రీ సర్ విజయాగారు, శ్రీ బి. రామచంద్రా రెడ్డిగారును గవర్నరు వారినిచూచి సంప్రదించి, సరియైన వాగ్దానము, గైకొనెదరని నమ్ముచున్నాము. ప్రభుత్వమువారు యీనాటివరకు రాయలసీమవారి కష్టమునకు చాలా సహాయంజేసినారు. ఉత్తరాంధ్రులు గావించిన సహాయానికంటేమో కృతజ్ఞత తెలుపవలసియున్నది.

రాయలసీమకు వైద్యసహాయం

అ. భా. ఆయుర్వేద యూనాని వైద్యసంఘం అధ్యక్షులు శ్రీ వి. రంగాచార్యులుగారు గుంటూరు బ్రాడీపేటనుండి ఇట్లు వ్రాయుచున్నారు:—

1943 ఆగస్టు తే 30 దన తెనాలిలో నా అధ్యక్షతన క్రింద సమావేశమైన ఆంధ్రరాష్ట్రీయ రిజిష్టర్డు వైద్య సంఘ కార్యనిర్వాహక సమావేశమున రాయలసీమ రాష్ట్రప్రజలకు యీ సంఘముద్వారా వైద్యసహాయమును సమకూర్చునట్లు నిర్ణయించబడియె. ఆ సమావేశమునకు విచ్చేసిన ఆంధ్ర వైద్య సమ్మేళనాధ్యక్షులగు శ్రీ మాక్ రామానుజస్వామివారి రిటైర్డు రాయలసీమ కుందంతట పర్యటనము సలిపితిమనియు నచ్చట ముఖ్యముగా మలేరియా, గ్రహణి, కలరా, అతిసారము, చర్మవ్యాధులు ప్రబలముగా నున్నట్లు తెలిపిరి. ఈ వ్యాధులయందు గల అనుభవజ్ఞత గల ఆయుర్వేదకుటుంబములు పుట్టి వ్యాధులకు పారంపర్యముగ అనుభవ క్షామధముల గలిగి చికిత్సించు పెద్దకుర్రవారియు వైద్య పుంగవులును గలరని నాకు నూర్జముగ జెలియును. కావున యుదారులగు నట్టి వైద్య ప్రముఖులు చారిటీ ప్రత్యేక క్షామధముల బంపియా, నీ వ్యాధులకుందగ్గిస్థానములను మహాశయులు రాయలసీమ రాష్ట్రప్రజలకు స్వయముగ తమ యౌషధ శక్తివే నారోగ్యమును సమకూర్చియనికులను తదితర వైద్యపుంగవు లర్థసహాయము జేసియు, తమ దేశభక్తియు, ప్రజాసేవైకతత్పరతయు ప్రకర్షించుటకు నేను అఖిలభారతీయవంశ కాయుర్వేద, యునాని సంఘము తరపునను, ఆంధ్రరాష్ట్రీయ రిజిష్టర్డు వైద్యసంఘము తరపునను నెల్లరకు మనవి జేయుచున్నాను. వారు సంపు నౌషధములుగాని, విరాళములుగాని పంటబూతులోని మా ఆఫీసువారికి బంపగలరు. వ్యక్తిగతముగ నుచిత వైద్యసేవ జేయబూనిన సమర్థులగు వైద్యోత్తములు వారితో నేరుగా గాని, పోస్టుద్వారా గాని సంప్రదింప గోరుచున్నాను.

ఇతియేకాక మిథ్యాహార విహారముల వలనను స్నానాదికములకు గొంతరడిన జలపదుపాయములవలనను వర్షిల్లుచున్న పైన్నాగను లెంతటి తీవ్రతరమైయు కృషిచేసి ఘనవిస్తారతలు చికిత్సించినను నిర్మూలించుట దుస్సాధ్యము. కావున క్షామనివారణ, రోగనివారణములకు నిరంతర తీవ్రప్రయత్నములు సలుపుచున్న ప్రభుత్వమువారును, ఆంధ్రమహాసభవారును దోషిద్వ్యాధులకు ప్రధాన కారణములగు ఆహారలోపము నీటికొఱతయు బాగుచేసి శ్రద్ధతో మా కృషికి కేయంతకొ సంగెదరని యాశించుచున్నాను.

నంద్యాల రాజకీయ ఖైదీల విడుదల

నంద్యాల, సెప్టెంబరు 8:—

ఇండియా రక్షణచట్టము క్రింద యిచటి ఖనత్సరము శిక్షింపబడియుండిన శ్రీయుత గడ్డం సుబ్రహ్మణ్యం సప్తగారు అల్లిపురం జైలునందు శిక్షను పూర్తిగా అనుభవించి విడుదలై యినటికి దిరిగివచ్చిరి.

శ్రీ దుర్గాబాయిగారు

గుంటూరు న్యాయవాద సంఘంవారి సన్మానం

గుంటూరు, సెప్టెంబరు 8:—

నిన్న సాయంకాలము గుంటూరు న్యాయవాది సంఘపువారు శ్రీమతి బి. దుర్గాబాయమ్మగారికి తేనేటి విందొసంగిరి. ఈ సభకు పబ్లికుప్రాసిక్యూటరు శ్రీయుత దాసరి. శ్రీ మన్నారాయణచౌదరిగారు అధ్యక్షత వహించిరి.

శ్రీయుత మాదభూషి నరసింహాచార్యులుగారు శ్రీమతి దుర్గాబాయమ్మగారు చేసిన దేశ సేవను గూర్చి ప్రశంసనీయముగా నుట్లాడిరి.

శ్రీమతి దుర్గాబాయమ్మగారు తమకు చేసిన గౌరవమునకు కృతజ్ఞతా పూర్వకవందనము లాచరించుచు, న్యాయవాదవృత్తి యేమి అవలంబించారో, కారణము తెలుపుచు, స్త్రీలు యీ వృత్తిని అధికసంఖ్యాకులవలం బింపవలెననియు, దేశ సేవ, సంఘసేవ చేయుటకు ఎక్కువ అవకాశము గలదనియుడిరి.

మహిళాసంఘంవారి సన్మానం

సాయంకాలము గుంటూరు మహిళా సంఘ సభ్యులు సన్మాన మొసంగిరి. శ్రీమతి దుర్గాబాయమ్మగారు స్త్రీల బాధ్యతను గూర్చి దీర్ఘోపన్యాస మొసంగిరి.

మొన్న మధ్యాహ్నము "ఆంధ్ర క్రైస్తవ కళాశాల హిందీ" సంఘములో నుట్లాడిరి.

శ్రీమతి దుర్గాబాయమ్మగారు గుంటూరు సమస్త కోర్టులలో పనియుండుటచే పట్టణానికు విచ్చేసిరి. వారు క్రిమినల్ కేసులలో శ్రీ ముద్దాయి పరముగా వాదించిరి.

నిడుబ్రోలు రాజకీయఖైదీ విడుదల

నిడుబ్రోలు, సెప్టెంబరు 3:—

కావూరు వాస్తవ్యులైన గడ్డిపాటి వెంకటరత్నయ్యగారు అలిపూరు జైలునుండి విడుదలకాబడి స్వగ్రామమునకు వచ్చిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 7:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు పోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	84-0-0	87-8-0
,, బహురుధర ,,	94-0-0	95-8-0
పేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	170-0-0	
ఎక్స్ పెల్లర్	172-8-0	175-0-0
పెంకొయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	16-0-9	16-4-9
అనుదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం	195-0-0	

చక్కెర

కాన్పూరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 7:—		1-0 గం.
పవరను 1-కి (బోరు ధర)		51-0-0
పవరను 1-కి (చిల్లర ధర)		51-4-0
పెట్లా బంగారు (తులం)		71-0-0
సీమవెండి తులము 100-కి (రెడి)		115-8-0
వెండి తులం 1-కి		1-8-0

లోహపు మార్కెటు

మదరాసు, సెప్టెంబరు 7:—

ఇనుముకమ్మిచీలలు 1 "నుండి 2" పౌను 1 కి రూ 2-0-0, డిటో 3 "నుండి 6 పౌను 1 కి రూ 1-12-0.

ఇనుపచట్టం చీలలు 20, 5-8-0 నుండి, 6-0-0 16 బి. డబ్ల్యూ. జి. పౌను 1 కి 5-8-0.

ఇనుము కొయ్య మరచీలలు షిలింగు 1 కి రూ 6-0-0.

చేతిపంపులు నెం. 2. రూ 28-0-0

గొట్టపూతులపంపులు 1¼" 1½" రూ 12-0-0

కురోయిల ఇత్తడిమూతలు ½" రూ 2-8-0 ¾" రూ 3-8-0.

ఊర్కు చదరపు రేకులు హండ్రెడ్ వెయిటు రూ 70-0-0

ఎం. ఎస్. రౌండు రేకులు ¼" రూ 45. 3/8" రూ 40. ½" రూ 40.

జ్ఞాపకపుర్కు రేకులు 4" × 2" × 2" 13 రేకుల కట్ట రూ 60 నుండి 72.

మలాము రేకు 26 బి. 100 డబ్ల్యు. జి. 24 బి. 80 డబ్ల్యు. జి. 22 బి. డబ్ల్యు. జి. రూ 80.

మలాముతీగెలు 16 నుండి 20 బి. డబ్ల్యు. జి. హండ్రెడ్ వెయిటు రూ 250 నుండి 450.

యం. యస్. అడ్డగడియములు మరలు ½" 3/8" ½" రూ 3. రూ 1. రూ 1.

ఇత్తడి నుంద్రనికడ్డీలు ¼" నుంచి 1" రూ 3-12-0 యల్. బి.

గుండ్రని రాగికడ్డీలు ¼" నుండి 1" పౌను 1 కి రూ 4-8-0.

తీగలు 3/16" నుండి ½" రూ 180 నుండి 150.

వెనుకొండలో క్షామపు పనులు

వెనుకొండ, సెప్టెంబరు 4:—

ఈ తాలూకా కొత్తచెరువు యొద్ద జరుగుచున్న క్షామనివారణపు పని పూర్తిపరచినది. అనగా, యింతవరకు, ధర్మవరమునకుపోవు బాటను రిపేరుచేయుచుండిరి. ఆపని పూర్తి పరచునందున కొత్తచెరువునుండి, పెనుకొండకు పోవుబాటనో, లేక పెనుకొండలోద్దు పనియో ప్రారంభించెదరని తెలియుచున్నది.

ఈ తాలూకా రొద్దంఫిర్కాయందును కూడా పరిస్థితులు బాగుగలేనందున, సదరు ఫిర్కాయందుకూడా క్షామనివారణపు పనులు ప్రారంభించవలెనని యితివరలో స్థానిక అధికారులు ప్రభుత్వమువారికి తెలియజేసియుండిరి. దీని విషయమై పరిశీలించుటకు గాను జిల్లాకలెక్టరుగారు మొన్నటిదినం యిచట మకాము జేసియుండిరి. నిన్నటిదినం కలెక్టరుగారినుండి రొద్దంయొద్ద క్షామనివారణము పనులు, యీ నెల 8 వ తేదీనుండి (బెట్టుపనిగా ప్రారంభించవలెనని తంతిమూలకముగా యుత్తర్వులు గావించిరి. ఈ యాదారిచెరువే ప్రాగునుండీటికి ఆధారము గనుక, చెరువుకట్టకాలువ (సప్లయిఛానల్) రిపేరుచేయవలెనని కూడా కలెక్టరుగారికి తెలుపబడెను. ఈ పనికూడా, డిపార్టుమెంటువారే త్వరలోనే ప్రారంభింతురనికూడా తెలియుచున్నది.

మధ్యజిల్లాలి దివ్యజ్ఞానులు

సెంట్రలో డిస్ట్రిక్టు దివ్యజ్ఞాన ఫెడరేషను సెప్టెంబరు 18,19 తేదీలలో నికింద్రాబాదులో వార్షికసమావేశం జరుపుతారు. నికింద్రాబాదులోని శుక్లోత్సవం కూడా జరుగుతుంది. శ్రీ ఎన్. శ్రీరాం, శ్రీ ఎం. రంగనాథంగారలు అధ్యక్షత వహిస్తారు.

తుమ్ము, బొల్లి పైగెరా

మేహమచ్చలు, సెగ, పవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

రూ. 1,000 లు వందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యలూలంగా తయారు చేయబడిన ఇదా ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ తేమి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు. జేయేల ఈ ఉంగరం మీకు అవసరము. వెల రు 1-12-0 అ పోస్టేజీ కలిపి. గుణంలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2-80)

SHRI RATNAGIRI SWAMI, P. B No.282, (A.P.M.) LAHORE



"లివరెక్స్"
పిల్లల జబ్బులకు బల్లవ్యాధికి
AV.

ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా గజపతి నగరం బి. తాలూకాలోని యీ దిగువ నోటుకొబడిన గ్రామములలోని బంజర్లు సాగు హక్కు నజరానాకు 10-9-43 తేదీని గజపతి నగరం తాలూకా ఆఫీసులో బహిరంగముగా యేలం వేయబడును.

1. వాసుదేవపురం సర్వే 1,2,5,6 నెంబర్లలో మామూలు యు 90-0-0
2. ఆకులకట్ట సర్వే 39,45,50,51,21,35,36,56,57,77 నెంబర్లలో మామూలు యు 200-0-0
3. పీరసాగరం సర్వే 124,162,176,178,233,224 నెంబర్లలో మామూలు యు 110-0-0
4. దొడుతోట్ల సర్వే 4,59,64,132,136,142,147,158,160 నెంబర్లలో మామూలు యు 90-0
5. అర్కితోట సర్వే 379,378,18 నెంబర్లలో మామూలు యు 15-0-0
6. వేమలి సర్వే 131 నెంబరులో మామూలు యు 131-0-0

కావలసినవారు భోగట్టాకు తాలూకా అమీనుగారికి గాని యెస్టేటు కలెక్టరు గారికి గాని వ్రాయవలెను.

(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఎ. సి. యస్, యెస్టేటు కలెక్టరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

చౌక ఒంటి ప్రయాణపు ఛార్జీల రద్దు

ప్రస్తుతము దిగువ తెలిపిన స్టేషనుల మధ్య జారీచేయబడు చౌక ఒంటి ప్రయాణపు టికెట్లు, 1943 సం. అక్టోబరు 1-వ తేదీనుండి రద్దుచేయబడును. సదరు తేదీలగాయితు ఆయాస్టేషనుల మధ్య ఛార్జీల పట్టీలోని రేటుల ప్రకారము మాత్రమే టికెట్లు జారీచేయబడును.

స్టేషన్ నుంచి	స్టేషన్‌కు తిరుగు ప్రయాణమునకు	అవధులు
1. గుంటూరు	పత్తెనపల్లి	ఇంటర్, 3-వ తరగతి
2. మాచర్ల, రెంటచింతల, సుర్జాల, నడికుడి, తుమ్మలచెరువు, పిడుగురాళ్ల, పెట్లంకొండ, రెడ్డిగూడెం.	గుంటూరు	ఇంటర్, 3-వ తరగతి
3. పైన 1, 2 పేరులలో తెల్పినవి గాక, గుంటూరు మాచర్ల బ్రాంచిమీది ఏ రెండు స్టేషనుల మధ్యనైనను.		ఇంటర్
4. మాచర్ల, రెంటచింతల, సుర్జాల, నడికుడి, తుమ్మలచెరువు, పిడుగురాళ్ల, పెట్లంకొండ, రెడ్డిగూడెం, పెద్దకూరపాడు, శిరిపురం.	నరసారావుపేట	3-వ తరగతి
5. గురజాల	వినుకొండ	3-వ తరగతి

మద్రాసు, 2-9-43.

టి. స్టీఫెన్‌సన్,
చీఫ్ కమర్షియల్ మానేజరు.

మనదేశములో క్రొత్తగా తయారగుచున్నది

"కోహినూర్" కుట్టుదారం

అన్నివిధములగు లేసు కుట్టుపనులకు ఉపయోగించును

కొలాకాలమునుండి మనదేశములో అనేకవిధములగు లేసు కుట్టుపనులకు పనికివచ్చు దారము విదేశములనుండి ముఖ్యముగా మాంచెస్టర్ నగరమునుండి దిగుమతియగుచున్నది. ఈ కుట్టుపరిశ్రమపై మనదేశములో అనేక వేల కుటుంబములు ఆధారపడి యున్నవి. ఈ పరిశ్రమ ఇంత విశేష వ్యాప్తిగొంది కొన్ని లక్షల రూప్యముల విలువగల వ్యాపార మీ పరిశ్రమమూలమున జరుగుచున్నను మన దేశములో ఇట్టి దారమింతవరకును తయారగుటలేదు.

ప్రస్తుతము జరుగుచున్న ప్రపంచయుద్ధమువలన మాంచెస్టరు మొదలగు విదేశనగరములనుండి వచ్చు దారము నిలిచిగా దొరకుటలేదు. అందుచై మేము నూతనముగా మనదేశమందలి ప్రసిద్ధమైన మిల్లులో ప్రత్యేకానుభవముగల నిపుణులచే విదేశపు దారమునకు ఏమాత్రమును తీసిపోక, మేలైనదిగనుండునట్టి దారమును తయారుచేయించి అందజేయుచున్నాము. కాబట్టి యీ మా "కోహినూర్" కుట్టుదారమును పరీక్షించి యికముందీ దారమునే వాడి మా పరిశ్రమను ప్రోత్సహింప గోరుచున్నాము.

సరా:—నర్సాపురం, పాలకొల్లు, భీమవరం, రాజమహేంద్రవరం, కాకినాడ, రామచంద్రాపురం, అమలాపురం, రాజోలులలో మా ప్రతినిధులుగా వ్యవహరించుటకు, ముఖ్యంగా యీ వ్యాపారం చేయుచున్న వారిలో పేరుప్రతిష్టలు గల వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కాంపిల్సు, పరకములు యీ దిగువ అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

S. G. RAJU & SON, NARSAPUR, (West Godavari Dt.)

★ చిట్టచివర మిగిలిపోయిన ముక్కను పారవేయక క్రొత్తసబ్బుకు అతుకుడు.

★ ఎల్లప్పుడు ఆరియుండు నట్లుగాను 501 స్పెషల్ సబ్బుగాని రబ్బర్ మేట్ మీదగాని, తీగ పెట్టెలోగాని యుంచుడు.

★ బట్టలను 501 స్పెషల్ సబ్బుతో పుటకుటకు ముందు వాటిని నీటిలో నాన పెట్టుడు.

★ 501 స్పెషల్ సబ్బు బట్టలకు ఎక్కువ పట్టించరాదు. కష్టపడుగ వాడినవస్త్రములు ఎక్కువ మన్నును.

టాప్సో సేల్సు డిపో, మద్రాసు – సికింద్రాబాదు.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్, తాతాపురం — బొంబాయి.

F. S. 4130



గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయక మైనది.
అహ్మదాంజన్ డిపో, పెంగుళూరు సిటి.

బెంగాలు ఆహారసమస్య

సప్లయి శాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:—

'పంజాబు ఒరిస్సా ప్రధానులతో జరిపిన సంభాషణలు ఆశాజనకంగా ఉన్నయ్. ఆహారధాన్యాల స్వయంపాన వింగాలిలో. సహాయపడ్డ తప్ప బెంగాలులో ఎప్పుడిస్థితి గుర్చిన స్థితి తొలగిపోదని యాబద్ధారలి దేశం నుత్తిరించబడటం వల్ల ఆశాజ మరింత బలపడింది, అని పంగంగార్జ్ సివిల్ సప్లయిల మంత్రి సుహ్రావర్దీ గారు పత్రికాప్రతినిధులతో నెప్పారు.

అప్పుడు - ఇప్పుడు

ఇంకా సుహ్రావర్దీ గారిల్లా నెప్పారు:— గత ఆహారసమావేశంలో బెంగాల్ అవస్థ ఎంత వర్ణింపలిగా బాగ్లకు నచ్చజెప్పటం కగనమైపోయింది. ఇప్పుడా అలక్ష్యమంతా పూనుతాపంగానూ నానుభూతిగాను మారి పరిహారం నియ్యాలనే ఆశిలాష వారందరికి కలగటం సుగుణంకాదూ! పంజాబు లోగోధుమ తక్కువధరకుకొని బంగప్రభుత్వ లాభానికి అమ్ముకోంటనే వర్తమానాన్ని ఆశిక్షణ శుదమట్టించాలని పంజాబు ప్రధానికి గట్టిగా నెప్పగలిగాను. రవాణా ఖర్చుల మేమ ధరించి అసలు ధరకన్న తక్కువగానే అమ్ముతున్నాం. సంయుక్తరాష్ట్రాల నుంచిగూడా కొచ్చుధరకుకొని పట్టం పెట్టుకొని అమ్ముకుంటున్నాం. గోధుమ ధరలు నిలుకడగా ఉండటానికి మేమేర్పరచినిధి బెంగాల్ ప్రభుత్వ ఆర్థికస్థితిని చక్కదిద్దుకొనటానికి అక్షేపెట్టుకున్నామనే దుష్ప్రచారం సాగుతోంది. భారత ప్రభుత్వం ధరల సలహాదారు నెవరినైనా పంపి ఇంకా ధరలు తగ్గటానికి వీలేమైనా ఉంటే, అట్లాంటి సూచనలు చేయుస్తే మా కంటే సంతోషించే దెవరూ?

క్షామప్రాంతంగానే ఏర్పాట్లు చేశాం

ఒరిస్సాప్రధానిగూడా తమ అవసరాల తీరాక మిగిలినదాన్ని చేతనైనంత సహాయం చేస్తానని మాటఇచ్చాడు. ఉభయులకు అంగీకారమైన కొన్ని ఏర్పాట్లు గూడా చేసుకున్నాం. ఇక సర్ సర్కార్ సర్ ప్రసాదు గారలు చేసిన సూచనలు చాలవరకు అనుకున్నవే. బెంగాల్ అంతటా క్షామ ప్రాంతంలో ఎల్లాంటి ఏర్పాట్లు చేస్తారో అదేవిధంగా ఏర్పాట్లు చేశాం. క్లిష్టస్థితి వచ్చిందని గాని, వస్తుందని గాని తెలుస్తే సహాయసంఘాలు స్థాపిస్తూ వస్తున్నాం."

పత్రికాద్వారా లక్ష 45 వేల సహాయం

'వందేమాతరం' పత్రిక ఏర్పరచిన క్షామనిధికు 70,000 దాకా చేసింది. అందు వసూలైన డాంట్లో రూ 21 వేలు శ్యామ్లాల్ గాంధీగారు కలకత్తా వచ్చి డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారికి అందజేశారు. అనంతరం శ్యామ్లాల్ గారు సహాయకేంద్రాలను చూశారు. జిల్లాలలోకి గూడా పోయి సంచారం చేస్తారు. జన్మభూమి ఏర్పరచి వంగనిధికి 75 వేల రూపాయలు విరాళాలు వచ్చాయి.

30 మంది క్షుధార్తుల మరణం

ప్రచురణకర్తా డైరెక్టరు ప్రకటన:— కేంప్ బెల్ ఆసుపత్రిలో నిన్న 58 గురి, బెలూలా ఆసుపత్రిలో 78 గురిని క్షుధార్తులను చేర్చుకున్నారు. కేంప్ బెల్ ఆసుపత్రిలో 12 గురు బెలూలా ఆసుపత్రిలో 11 గురు మరోదిక్కు ఆసుపత్రిలో 4 గురు లేక్ క్లబ్ ఎమర్జన్సీ ఆసుపత్రిలో 3 గురు చనిపోయారు. ఆసుపత్రులనుంచి 15 గురిని ఇండ్లకు పంపినారు.

ఇసఫాని ప్రకటన

అ. భా. ముస్లింలీగు కార్యవర్గసభ్యుడు ఎం. ఎ. హెచ్. ఇసఫానీ గారిల్లా ప్రకటన చేస్తున్నాడు:—

నిన్న యూనివర్సిటీ ఇన్స్టిట్యూట్‌లో శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు (మాట్లాడుతూ "జిన్నా గారు 5 వేల రూపాయలు ముసల్మానులకు మాత్రం సహాయం చెయ్యటానికి పంపించారు. కేవలం ముస్లింల క్షుధను నివారించటానికి జిన్నాగారి వదాన్యతకు ఎంతో కొనియాడుదును." అని అవహేళన చేశారు. బాధితులకు ధర్మసంస్థవారు ఆయన ఇచ్చిన సహాయసంస్థకు పంపాల్సిందిగా చెక్కును జిన్నాగారి పంపగా ఆయన నాపేరిట చెక్కు పంపారు రెండురోజుల పోయాక వంగదేశవాసులకు విరాళాలు ముస్లిం బాధితుల నిధికి పంపాలని ప్రకటన చేస్తూ రూ 1,000/- రు విరాళంగా చెక్కు పంపారు. ఆయన హిందువులు ముస్లింలు అనే విచక్షణ చెయ్యలేదు విషయాలను వక్రంగా చెప్పటం ముఖర్జీ గారికి భాగ్యంకాదు.

బెంగాలు కొత్తగవర్నరు

కలకత్తా, సెప్టెంబరు 6:— ఇప్పుడు కొత్తగా బెంగాలు గవర్నరుగా నియమింపబడిన సర్ థామసు రదర్ ఫర్డు గారు యీ వారాంతమధ్యలో గవర్నరు అధికారములు వహించారు.

భారతరాజ్యాంగసమస్య

పరిశీలనా సంఘ నియామకం

రాజోవురాజప్రతినిధికి బ్రిటివపత్రిక సలహా

లీడ్సు, సెప్టెంబరు 6:—

యార్కుషైరు పోస్టు అను బ్రిటిషుపత్రికలో బ్రిటిషు సామ్రాజ్య వ్యవహార పరిశీలనా సంపాదకుడను జాక్ టేయిలరుగారు నేడు సోమవారం భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనను గూర్చి యిట్లువ్రాసిరి.

గాంధీజీ క్రొత్త పైప్రాయిగును వారైనప్రభువు అనుసరించదగిన ఆకర్షణీయమైన ఒకమంచి సలహాఉన్నది. భారతదేశంలో రాజ్యాంగ చక్రం ప్రస్తుతం స్తంభింపజేయబడియున్నది. భారతదేశానికి స్వపరిపాలనా పద్ధతులు ఏకీకరణము చూచింపబడుచున్నవి. గనక, తయా స్వపరిపాలనా విధానములలోని ప్రాథక బాధకములను గూర్చి పరిశీలించుటకై ఒక పరిశీలనా సంఘమును నియమించవలెను దేశంలోఉన్న భిన్నపక్షముల వారందరును సమానంగా అంగీకరించిన స్వపరిపాలనా విధానం ఏదిన్నీ లేదు. కనుక, దేశంలోని వివిధపక్షములవారు సూచించెడి వివిధస్వపరిపాలనాపద్ధతులను యీ కమిటీవారు పరిశీలించవలెను. కాని, యిది ప్రజాభిప్రాయమును పరిశీలించుటకొరకై ఏర్పడిన విచారణసంఘముగా ఉండరు. ఈ కమిటీలో భారతదేశ పరిపాలకవర్గములోనివారే సమర్థులైనవారు కొందరు నియమింపబడవచ్చును. ప్రత్యేకంగా ఏరాజకీయపక్షమునకున్నూ చెందకుండా ఉన్నటువంటి కొందరు ప్రజాప్రముఖులనుకూడా యీ కమిటీలో నియమించవచ్చును.

ఇదివల్ల రెండు సత్ఫలితాలు కలవు. ఈ పరిశీలనసంఘముకంటే ఏర్పడి స్వపరిపాలనావిధాన పద్ధతులనుగూర్చి చర్చ చేయుటవల్ల భారతదేశరాజకీయరంగములో ఏర్పడిన నిస్పృహావస్థ తొలగిపోతుంది. దేశంలోని అన్ని పార్టీలవారు ఏకీభవించి ఒక ముఖ్యంగా కోరినట్లయితే, మనం నాంగీకార భావంతో కోరబడిన స్వపరిపాలనా పద్ధతి భారతదేశమునకు లభించవలదనే విషయం సిద్ధాంతీకరింపబడును. ఈ విషయం మరింత నొక్కివక్కాణించినట్లుగా నుండును. ఇదిగాక రెండవప్రయోజనం ఇంకొకటి కలదు. ఈ కమిటీసభ్యులు తంతవరకు పరిశీలనచేసి, మధ్యమధ్య నివేదికలను నిచ్చిస్తూ చుండవచ్చును. అట్టి నివేదికలలో నిర్వచింపబడుచుండు విషయములు దేశములోని రాజకీయభావములకు కొంత అంచిధోరణిని కల్పించును. భారతదేశంలో ప్రత్యక్ష లోకానుభవంతో కూడిన చక్కని రాజకీయ పరిజ్ఞానం తక్కువగా ఉన్నది. ఇంగ్లాండులో ఉన్న లౌకిక వ్యవహారజ్ఞులు ఇండియాలో లేరు. ఏదైన నొక వ్యవహార పద్ధతిని సూచించగానే, "ఇది ఆచరణయోగ్యమేనా? ఇది ఏ విధంగా ఆచరణలోనికి రాగలదు? అనే ప్రశ్నలను పట్టి సాధ్యాసాధ్యములను ముందుగా విచారించాలి. ఈ విధంగా దేశీయ స్వపరిపాలనా పద్ధతులను నిర్మించినయెడల కొన్ని రాజకీయ సిద్ధాంతాలు ఆచరణలోకి వచ్చుటకు సాధ్యమైనవి కావని స్పష్టంగా బోధపడవలను. అటువంటి రాజకీయ సిద్ధాంతములను ముందుగానే త్రోసివేయవచ్చును. కనుక ముఖ్యంగా పరిశీలింపదగిన ముఖ్య విషయాంశములేవో స్పష్టము కాగలవు.

సర్ సి. పి. - అమెరికాల సైనిక ఒడంబడిక

జేపీగారి సూచన

మిర్జాపూర్, సెప్టెంబరు 6:—

రిపబ్లికను పార్టీవారి యుద్ధానంతర సలహాసంఘసభికుడు వచ్చిన న్యూయార్కు గవర్నరు జేపీగారు పత్రికా ప్రతినిధులతో ఈ కింది విధముగా చెప్పిరి:—

'యుద్ధానంతరము అమెరికా బ్రిటనుతో సైనిక ఒడంబడిక చేసికొనవలెను. రష్యా, చైనాలు ఈ ఒడంబడికలో చేరునని ఆశించుచున్నాను. ప్రపంచశాంతిని మనము స్థింపజేయవలసియున్నది. అవసరమగుచో మన సేనానిని బలప్రయోగముచే నిర్వహింపవలెను.'

ఇట్టి తీర్మానమును రిపబ్లికను పార్టీవారి యుద్ధానంతర సలహాసంఘంలో ప్రతిపాదించి, సభవారు దాని నంగీకరించునట్లు చేయుటకు పోరాడ జేపీగారు ఉద్యుక్తులైయున్నట్లు ఆయన సంభాషణవల్ల తెలియవచ్చెను. జేపీగారింతదూరము వస్తుందని ఎవ్వరు తలచియుండలేదు. 1812 సంవత్సరములగాయతు బ్రిటను, అమెరికాలకు సైనికఒడంబడిక అమలులో నున్నదని జేపీగారు చెప్పిరి. సభవారిట్టి తీర్మానము నంగీకరించుటకు మంచి అవకాశములు కలవియు, ఇందువల్ల 1944 సంవత్సరపు ఎన్నికలలో రిపబ్లికను పార్టీవారు జేపీగారిని అధ్యక్షపదవికి నామినేటు చేయుటకూడ అవకాశములుండుననియు బాధ్యతగలవారు నమ్ముచున్నారు.

సెనేటర్ టాఫు ఎనాన్ బ్రిజ్ గారల మనోగతులలో ఈ ప్రకటన సంచలనము కలుగజేసెను.

చర్చిల్ ఉపన్యాసము

(1-వ పేజి తరువాయి)

నుకు నూతన యేర్పాట్లు చేయుటగూడ సాధ్యమగును. ఇందు సమయమున మన మందరము కలిసి పనిచేయవలెను.

నానాజాతి సమితి

సైనిక వ్యవహారములకు అంతరాయము కలుగకుండ, భవిష్యత్తు విషయమై ఆలోచించుటగూడ అవసరము. ఘోరశత్రువు పనము త్వరలో రూపుమాపి భవిష్యత్తుపై దృష్టులుగా నుండుము. ప్రపంచమునకు సేవ చేయవలసినవారముగా నుందుము. జాతీయ వాక్కులకు, ఆచారములకు, సంప్రదాయములకు భంగము లేకుండ ప్రపంచశాంతి నేర్పరచుటకు అనేక స్కీములు ఇలో చింపబడుచున్నవి. ఇతి యుద్ధానంతరము నానాజాతిసమితిని బలిష్ఠముగా చేయుట కనేక ప్రయత్నములు జరిగెను. ఆ సంస్థ నిష్ప్రయోజన మయ్యెనని యిప్పుడు చెప్పుచున్నారు. అది నిష్ప్రయోజన మగుటకు కారణము లేవనగా నాలా రాజ్యములు నానా జాతిసమితిని వదలిపెట్టి వెళ్లి తరువాత దానికి ద్రోహము చేసెను. నానా జాతిసమితి యెడల అభిమానము కల రాజ్యములవారు సైతము యుద్ధమునకు విముఖత్వమునకు జారుకుంటిరి. ఈ భావమునకు క్షీణజనకస్థానమగు పరిశీలనా సమితినుండి తొలగిపోయెను. ఫ్రాంకు నిర్వీర్య మగుచుండిన సమయమునను, బ్రిటను అశ్రద్ధగానుండి దారి తెన్ను తెలియకుండ నున్న సమయమునను జర్మనీ, ఇటలీ, జపాను దేశములలో పరదేశ పరిపాలన కాంక్ష ప్రబలెను. ఈ కారణములచేత నానాజాతిసమితి నిష్ప్రయోజనమయ్యెను.

శాంతిని రక్షించుటకును, యుద్ధములు కలుగకుండ చేయుటకును యెక్కువ బలిష్ఠమగు సంస్థ నేర్పరుచుటవసరము. ఇందుకు నేపలు అనేక సూచనలు చేయుచున్నారు. యుద్ధము జరుగుచున్నను వానికి మనము ప్రాముఖ్యమొసంగుచున్నాము. యుద్ధము త్వరలో తీవ్రదశకువచ్చినది మనము నేకత్యాగములు చేయవలసిన సమయము వచ్చినది.

బ్రిటను అమెరికా సహకారము

శాంతిరక్షణకు ముందు యొట్టిసంస్థ నేర్పరచినను బ్రిటిషు అమెరికా ప్రజలు కలిసి పనిచేసినగాని యేసంస్థ సూపసరి గాపనిచేయదు. మనమందరము ఏకమైనచో మనము చేయవలసిన పనియుండదు. కనుక మానవకోటికి సంక్షేమయుటకై మనము యేకము కావలెను. మనము చరిత్రాత్మకమగు సమయమున నిలిచియున్నాము. మన సంతతులవారు, చరిత్ర మన ప్రవర్తనను పరిశీలించెదరని జ్ఞాపకముంచుకొనవలెను. మనము కలిగిన అవకాశములను వినియోగించుకొని మహోన్నతమును నెరవేర్చవలెను. ధైర్యముతో మనము చేసినసేవకు భగవంతు డొసంగు ప్రతిఫలములకు మనము కృతజ్ఞులమై యుండవలెను.

బెజవాడలో బెంగాలు క్షామనిధి వసూళ్లు

బెజవాడ, సెప్టెంబరు 5:—

3 వ తారీఖున ముస్లిం విద్యార్థుల సంఘం తిరఫున 20 మంది విద్యార్థి వర్కర్లు ఎయలూరి, బెంగాలు ప్రజల క్షామనివారణ నిధికి రు 20 లను పురజనులలో వసూలు చేసిరి. 4 వ తారీఖున మరల 20 మంది వర్కర్లు (పైయూనియనువారే) బయలుదేరి పురజనులలో రు 31 లను వసూలు చేసిరి. విద్యార్థులలో కూడ నిధికి డబ్బును వసూలు చేయుటకు నిశ్చయించుకొనిరి.

శ్రీ॥ శ్రీ॥ జినాబు అబ్దులు సత్తారు ఖాన్ గారు

నంద్యాల, సెప్టెంబరు 1:—

యీ పురపాలక సంఘమునందు చాలా కాలమునుండి సభ్యుడుగా నున్నట్టి ముస్లిం ప్రముఖులగు జనాబ్ అబ్దుల్ సత్తార్ ఖాన్ గారు, బుధవారం రోజున కొలదికాలము నుండి వ్యాధిగ్రస్థులై యుండి, పరమపదించిరి

జనాబ్ అబ్దుల్ సత్తార్ ఖాన్ గారి మరణమునకు తమ సానుభూతిని ప్రకటించి నంద్యాల పురపాలకసంఘమువారును, స్థానిక అంజుమానువారును తీర్మానముల గావించిరి.

నంద్యాల

సెప్టెంబరు 1:—యినటి శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘమువారు శ్రీయుత ఎలిశెట్టి కొండయ్యశెట్టి గారి అధ్యక్షతను మున్నటిరోజున సమావేశమై యీ దినవారిని తమ సంఘ నూతన కార్యవర్గముగా ఎన్నుకొనిరి.

శ్రీయుతులు అశ్మహారు సుబ్రహ్మణ్యం శెట్టిగారు (అధ్యక్షులు) ఎలిశెట్టి కొండయ్యశెట్టిగారు (ఉపాధ్యక్షులు) శ్రీ పసుపుల సుబ్బాయుడు శెట్టిగారు (కోశాధికారి) భూమా చిన్నరామయ్య శెట్టిగారు (కార్యదర్శి)

స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ట్రస్టీబోర్డునకు శ్రీయుత ఎలిశెట్టి కొండయ్యశెట్టిగారిని అధ్యక్షులు గను, శ్రీయుత సెరవాటి బాలయ్యశెట్టి గారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

యీ సంవత్సరమున నవరాత్రులందు బీదలకు అన్నదానము గావింప తీర్మానింపబడెను.

అనంతపురం జిల్లాలోని క్షామ కేంద్రాలు

కూలీల ఇబ్బందుల నివారణకై సూచనలు

అనంతపురంజిల్లా క్షామనివారణ సంఘం కార్యదర్శి శ్రీ విశ్వంగారిట్లు వ్రాయుచున్నారు:—

ఇంతవఱకు కూడా ఒక్క చినుకుపడలేదు. రైతులంతా ఆకాశమువైపు చూస్తున్నారు. యేచేలో కిపోయి నా పనివాడి వాడిపోతున్న పనిమొక్కలనుచూస్తే ఈసారి పంటలేమిటా అంట నుండె గళేలుమంటుంది. కొన్నిచోట్ల నత్తనాటే అసలు పడలేదు. ఇంక పరిస్థితి అతిక్లిష్టంగానే ఉంది. చల్లినచోట ఎండిపోయినాయి. కాలవలక్రింద పూర్తి కారు మారయింది. కారుపోసుకొన్నచోట అసలు నారే యెండిపోతున్నది.

ఇప్పటికే కూలీవాలీ జనానికి గింజ పుట్టదు. కడకు మధ్యతరగతులకు కూడ గింజ పట్టుకు కనిపించడము దుస్తరమయిపోతూంది పల్లెల్లో. ఒక్క పట్నాల్లో మాత్రమే రేషనింగు ఏర్పరుపబడింది. పల్లెలకు కో ఆపరేటివ్ స్టోర్సుకూడా ఏకాద్దో తప్పా లేవు. పట్నాలోను లియ్యాము, జొన్న, రాగి, కొర్ర గట్రా ధాన్యము స్టాకు చాలడము లేదు. పట్టు పరిపాటి అయిపోతున్నది.

ఇంతవఱకూ క్షామనివారణకై యేర్పాట్లు జేసిన ఫ్యామిన్ క్యాంపులు 26 పనిచేస్తున్నవి. అందులో ఇంతవఱకూ పనిచేస్తున్నవారి సగటుసంఖ్య దాదాపు లక్షముప్పైవేలు. ఈ సంఖ్య దినదినమూ ఎక్కేస్థానంలో ఉన్నవి కాని తగ్గుసూచనలు లేవు.

ఫ్యామిన్ క్యాంపుల్లో ఇస్తూన్న కూలీ కాంతధాన్యము, కొంతిడబ్బూ ఇస్తున్నారు. కాని మేస్త్రీల దౌర్జన్యంవల్ల చాలావఱకు సహాయం కూలీల కందడము లేదు.

వైద్యసహాయం చాలా తక్కువ. వేనకలుమంది వుండేక్యాంపులో ఒక డాక్టరు, నుకీ-కొద్దిమందులతో యెంతమందిని చూడగలుగుతాడు? చంటిపిల్లలకు నీడవసతులు చాలినన్నివి లేవు. నీళ్లు కూడా దొరకడము కష్టంగావుంది. ఆముదానికి పాలకూ అని చంటిపిల్లల కిచ్చే కానీవల్ల రెండూ రావడము లేదు.

ఇంతవరకూ వీని నివారణకుగాను ప్రజలు కన్నూన్నవిని. అన్ని పార్టీలవారు అందరూ కలిసి జిల్లా క్షామనివారణ సంఘాన్ని యేర్పరచినారు. ఉరవకొండ, యాడికి, శెనగలపూడూరులలో స్థానికకమిటీలు యేర్పరుపబడినవి. ఈకమిటీ ఆయా కూలీల ఇబ్బందులూ అక్కడి ప్రజల యిబ్బందులూ తెలుసుగాని కలెక్టరుగారికి తెలిపి కొన్ని వసతులు చేయడానికి ప్రయత్నించింది. కొన్నిటిలో ఫలితమైంది కూడా. కానీ కమిటీసభ్యులందరికీ, కొందరు చార్జి ఆఫీసర్లు క్యాంపుల్లోకి రానివ్వకపోయినందువల్ల యిబ్బందులనుకున్నది.

ముఖ్యంగా అక్కడి అవస్థలు అప్పుడప్పుడే ప్రత్యక్షంగా వుండి తెలుసుకొని స్వంత మే వీలైనవి తొలగించడానికి ప్రయత్నిస్తూ మిగతవి మాకమిటీకి వివరంగా తెలుపుతూన్న రైతు సంఘ స్వచ్ఛందసేవకులు అభినందనార్హులు.

ఇంతవఱకూ కమిటీచేసిన మొత్తము. రూ 1500-0-0. చీరలకు ఆర్డరిచ్చినాము. వారంలో తయారవుతాయి. అవిబుక్కపట్నముక్యాంపులో పంచుతాము. రూ 500 చిన్నపిల్లల అంగీలు పంచుతాము. అమువానికి రూ 300 ప్రత్యేకించినాము. పాతగుడ్డలు దాదాపు 2000 పంచినాము.

ఇంతవఱకూ వసూలైన మొత్తము ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ మూలంగా వచ్చిందే. ఇదికాక వారు పాతగుడ్డలు 2000 పంచినారు. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారికి జిల్లాప్రజలు కృతజ్ఞులు. ఇంక ఆంధ్రమహాసభవారు ఒకజిల్లా రిలీఫుకమిటీని యేర్పఱచినారు. అందులో గుడ్డలకు 7000 తీసివుంచినారు. త్వరలోనే గుడ్డలు కొనబడగలవు. రూ 3000 లలో ఒక నిర్మాణ సంస్థను యేర్పరచుటకుతీర్మానించబడింది. వైద్యసహాయానికి మందుల కొరకైనకు రూ 125 కూడా తీసింది. ఇంక పెనుకొండ డివిజను ఫ్యామిన్ కమిటీకి క్యాంపులో గుడ్డలు పిల్లలకు పంచింది.

క్షామనివారణ కింత సూచనలు చాలవు యీ క్రింది కొన్ని సూచన లిస్తున్నాము.

1. కరువుక్యాంపుల్లో పనిచేసే కూలీలు విరివిగా గుడ్డలనూ, చంటిపిల్లలకు ఆముదము యివ్వవలెను.

(2) ప్రస్తుతము యీ రోడ్డుపనులేకాక ఇరిగేషన్ పనులు పోయిన చెరువులనూ కాలువలనూ రిపేరీచేయుట వగైరా చేయించునట్లు ప్రభుత్వమువారిని కోరవలెను.

(3) కరువు నివారణకు ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణానికోసము ఆందోళన చేసి కొద్దిమొత్తములో త్వరగా తయారయ్యే ప్రాజెక్టులనైనా నిర్మించేటట్లు ప్రభుత్వాన్ని వత్తిడిచేయాలి.

(4) విత్తనాలగింజలు లేక రైతులకు చాలా యిబ్బందిగాయుంది. రైతులకు విత్తనాలగింజ లిప్పించవలెను.

(5) సర్కారునుండి ధాన్యము తక్కువ ధరలకు దిగుమతిచేసి సీఫ్‌గ్రైను డిపోలు చౌకధరలకు అంగళ్లను పెట్టించవలెను.

(6) వేతనవిధానాలు దిక్కులేనంతమంది పనిలేక వున్నారు. వారికి నూలుసప్లయి చేసి గుడ్డలు నేయించవలెను.

(7) నేద్యపు పశువులన్నీ కటికంగళ్ళకు పోకుండా నిలవుపుదలచేసి పశువుల కరవు రాకుండా చూడవలెను.

ఈ విధమైన కొన్ని పనులైనా సత్వరము చేయవలెను. లేకపోతే విపరీతమైన బాధకు లోను కావలసివస్తుంది. ప్రజాసంఘాలూ ప్రముఖులూ అన్నిటిలోను సంపూర్ణ ఐక్యభావముతో పనిచేసి బాధాదగ్ధ ప్రజానీకాన్ని కాపాడవలెను.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేకరులనిచ్చినవి)

శ్రీకాకుళంలో హరిజనహాస్టలు

శ్రీకాకుళం, సెప్టెంబరు 1:—

శ్రీకాకుళమున హరిజన్ యం. యల్. ఎ. శ్రీయుత సాకేతి గురువులు గారిచే హరిజన విద్యార్థులకొరకు ఉద్యోదయ హరిజన వసతిగృహము స్థాపించబడినది. సుమారు 20 మంది విద్యార్థులకు భోజనము బసల ఏర్పాటు చేయబడుచున్నది. హైస్కూలు నందు 3 రున్నూ హయ్యరెలిమెంటరీ స్కూలులో ఇంగలేవారున్నూ విద్య నభ్యసించుచున్నారు.

రాజమహేంద్రవరము

సెప్టెంబరు 1:—నిన్న సాయంకాలము కిల్లాకమిటీలో మ్యూజియమురోడులో శ్రీ రంపా అప్పారావుపంతులు గారు లలితకళా పరిషత్తువారి ఉద్దేశములనుపరించి మాట్లాడించిరి. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారి స్వీయచరిత్రను పరిషత్తు ప్రచురించుటకు ఏర్పాటులు జరుగుచున్నవనిరి. ఉపన్యాసము ముగిసినపిమ్మట మిత్రమితివారు కన్యాశుల్కములోని కొన్ని సీనులను జయప్రదముగా ప్రదర్శించిరి.

తాడేపల్లిగూడెం

ఆగస్టు 30:—నవాబుపాలెం, ప్రత్తిపాడు మధ్య రైలుపట్టాల బోల్టులువిప్పి అమ్ముకున్నారని నేరమునకు, నవాబుపాలెం గ్రామనౌఖరులున్నూ, రైల్వే మేన్‌నున్నూ స్థానికపోలీసు సబ్ యిన్‌స్పెక్టరుగారు ఇండియా రక్షణచట్టముక్రింద అరెస్టుచేసిరి.

రెండవ గ్రేయిన్ పర్చేజింగు ఆఫీసరుగా నియమింపబడిన శ్రీ కె. పల్లప్పన్ పిళ్లగారు వచ్చి జాయిన్ అయి పనిచేయుచున్నారు.

చీరాల

చీరాల, సెప్టెంబరు 3:—

ఈవూరి పాప్ ఏంప్లాయీస్ అసోషియేషన్‌యొక్క ద్వితీయ వార్షికోత్సవము శ్రీయుత నూనె శ్రీ శైలపతిగారి అధ్యక్షతను జరిగినది. ఉదయం బ్యాండు మేళముతో నగరసంకీర్తన గావింపబడెను సాయంకాలము శ్రీ యు. కొత్తపూసు రంగ నాయకులుగారి తోటలో బహిరంగ సభ జరిగినది.

వెనుకొండలో వర్షము

వెనుకొండ, సెప్టెంబరు 4:—

గడచిన 4,5 దినములుగా ఆకాశము మేఘావృతమై యుండి వర్షము కొంతవచ్చినది. ఐతే యీ వర్షమువలన, ఏ చెరువుకును, పంటపెట్టుటకు తగినంతనీరు రాలేదు. ఈ వర్షమువలన, కొంత పచ్చిక పడగలదు. పశువులకు మేతకు కొంచెము మేలు. ఈ యారి చెరువుకు కూడా నీరురాలేదు.

ధర్మవరంలో వర్షాలు

ధర్మవరము, సెప్టెంబరు 2:—

గత శనివారము మొదలుకొని నిన్న సాయంకాలమువఱకు అపుడపుడు కొంచెము కొంచెముగా వానపడినది. మొత్తము పై 2½ దుక్కులవాన పడినది. కాని చెరువుకు నీరు రాలేదు. రైతులు చామ, ఉలవ విత్తుటకై చేలు దున్నుచున్నారు. ఈ పైర్లకు కూడ కొంత కాలాతీతమైనది.

నంద్యాలలో వర్షం

నంద్యాల, సెప్టెంబరు 1:—

శనివారంనుండి నిన్నటివరకు యీ ప్రాంతములందు దాదాపు 2½ అంగుళముల వర్షము కురిసినది. యీ జిల్లాయందు చాలా భాగములందు వర్షములు కురిసినదని తెలియనగుచున్నది. ఎండిపోవుచుండిన పేరుసెనగ, కొర్ర, నువ్వు, పైర్లు యీ వర్షము మూలమున కొంతపంట పండగలదని చెప్పబడుచున్నది. యీ ప్రాంతములందు పత్తి, జొన్న, పైర్లు యికముందు విత్తబడును. యీ వర్షమువలన, యీ ప్రాంతములందు వర్షాభావముచే ప్రజలియందిన అలజడి కొంత వరకు తగ్గినది.

'కర్నూలు-కడప కెనాలు నీళ్లకొరత

మూడురోజులనుండి కర్నూలు-కడప కెనాలునందలి నీరు చాలా తగ్గిపోయినది. అందుచే పరిమొక్కలు. నాటుటకు తయారు చేసిన నూనెపల్లి, పొన్నాపురం మున్నగు గ్రామములందలి పొలమునకు నీరులేక రైతులు చాలా యిబ్బందిపడుచున్నారు. యీ విషయమై పి.డబ్ల్యు.డి. అధికారులకును నివేదింపబడినది. వెంటనే కెనాలకు వలయు నీటిని విడుదలగానించిసహాయపడవలసినదిగా రైతులు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

నంద్యాల పురపాలకసంఘం

నంద్యాల, సెప్టెంబరు 1:—

నంద్యాల పురపాలకసంఘం సమావేశము శుక్రవారం రోజున ధర్మసుగారను శ్రీయుత యెలిశెట్టి కొండయ్యశెట్టిగారి అధ్యక్షతను సమావేశమై, యీ పురపాలకసంఘమునందు వుద్యోగమునందుండి నెల 1 కి రు. 40/-కి తక్కువజీతము గల వారికి నెల 1 కి రు. 5/- లున్నూ, రు. 40-60 వరకు గల వారికి రు. 6/- లున్నూ, రు. 60-90 వరకు గల వారికి రు. 7/-ప్రకారమున్నూ డియర్ నెస్ అలవెన్సు 1-6-43 వ తేదీ నుండి యిచ్చునట్లు ప్రభుత్వమువారి మెమొరాండం ప్రకారము తీర్మానించిరి.

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

బొమ్మరిల్లు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు చుట్టుమొదట చికిత్స కనిపెట్టి, జీవనకళలోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (పదూ) తణుకు, తూ॥గో॥

"ఉద్భభూమి అష్టకము"

క్రాకినాడ తాలూకా గొల్లపాలెం

గ్రామంలో సారవంతమైన సుమారు 16 యకరముల పల్లపు పుణ్యభూమి సాలీనా 200 బస్తాలు ధాన్యం పండేది సకల విధములైన నీటి సదుపాయములు - మార్గసదుపాయములు గలది. వివరములకు Box No. 1023 C/o ఆంధ్రపత్రిక మద్రాసుకు వ్రాయవలెను దీని పరిసరములలో మరికొన్ని భూములుకూడా అమ్మకమునకు గలవు.

ఉచితము

మా కెడిషుం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి వెలకు రు 800/-లు గడించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంగలదే నుండి, తీగగాను, రేకుగాను చేయవచ్చును. 6 తులల కడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు గ్రాత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూరి వివరాలు ఉచితము. 2(2.111)

NEW GOLD WORKS Ltd., P. B. 240, Lahore.

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రను తెన్నో యిందున్నవి. కావునకే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయూ తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాతిలోపైండు. రు 6/- ముందే పంపి రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకము పంపెదము. సరస్వతీపబరీ ప్రెస్, రాజమండ్రి.

నాన్ కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది

మీ టైర్లు, కాన్వాసుయొక్క మొదటి పోర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకి పంపి జాగ్రత్త చేసుకొనండి.

సాధనఔషధాలయం, ఢక్కా.

సాహిత్యోపాధ్యాయ, కవిరాజ, శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి కవిభూషణగారు, బెంగాలులో సుప్రసిద్ధ గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద వైద్యులు దినుప విధముగా పర్యటన మొనర్తురు.

వరంగల్లు:-మా యేజంట్లు మెసర్సు భవాని మెడికల్ స్టోర్సు వద్ద, మెయిన్ రోడు, గిర్మాజిపేట. 6-9-43 మొదలు 10-9-43 వరకు ప్రతిరోజు ఉదయము 8-30 గంటల నుంచి 11 గంటలవరకు, సాయంత్రము 4-30 గంటల నుంచి 7 గంటల వరకు.

ఖమ్మంమెట్టు:-మా యేజంట్లు మెసర్సు బొమ్మిడి రామకృష్ణయ్య అండ్ సన్సు వారి పాపువద్ద. 11-9-43 మొదలు 13-9-43 వరకు.

రోగుల కందరికి ఉచితంగా ఔషధ సలహా యొసంగెదరు.

సెంట్రల్ బ్యాంక్